డిసెంబర్ 2005  Rs. 12 /-

చందమామ

దేవతలు వివరంగా ఉన్నారు

వివరాలు దేవతలులాగే విభిన్నమైనవి

దేవాలయాల నిర్మాణశైలి తమిళ సంస్కృతిలోని రహస్యాన్ని తెలియజేస్తుంది. పలు దేవతలు మరియు అనేక రకాల ద్రావిడ నిర్మాణశైలి వలన మీరు నిజంగా తమిళనాడు యొక్క ప్రాచీనకాలపు అనుభూతిని పొందవచ్చు. అందుకు మీరు మొదట ఇక్కడకి రావాలి... మిగతా విషయాలు మాకు వదిలెయ్యండి.



DIPR/1607/DIS/2005/ELEGANT

సంప్రదించండి: తమిళనాడు టూరిజమ్, తమిళనాడు టూరిజమ్ కాంప్లెక్స్, వాలాజా రోడ్, చెన్నై - 600 002. ఇండియా. ఫోన్: 91-44-2538 3333, 2538 9857, 2538 4444
ఫ్యాక్స్: 91-44-2536 1385 ఇ-మెయిల్: ttdc@vsnl.com వెబ్‌సైట్: tamilnadutourism.org ఆన్‌లైన్ బుకింగ్ కొరకు లాగాన్ వెయ్యండి: ttdconline.com



సామరస్య జీవనం



"ఈ రోజు మేము గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ గురించి తెలుసుకున్నాం, నాన్నా. అది చాలా అరుదైన పక్షి అనీ, మన దేశం మొత్తం మీద నాలుగైదు పక్షులు మాత్రమే ఉన్నాయనీ, మా టీచర్ చెప్పారు!'' అన్నది వీణ.

''అవును, వీణా. విచక్షణా రహితంగా దొంగతనంగా వేటాడ్డం వల్లే ఆ పక్షులు తుడిచి పెట్టుకుపోయాయి. ఇది చాలా విచారకరం. పైగా, ఇప్పుడున్న ఆ పక్షులు సైతం కేవలం రాజస్థాన్‌లోని 'డెజర్ట్ నేషనల్ పార్క్'కు మాత్రమే పరిమితం,'' అన్నాడు ఆమె తండ్రి.

''ఇది ఒక బస్టర్డ్‌కు మాత్రమే సంబంధించిన సమస్య కాదు,'' అన్న ఆమె తండ్రి గాఢంగా నిట్టూర్చి, మళ్ళీ ఇలా అన్నాడు: ''ఇలాగే ఈ వేటగాళ్ళ బెడద వల్ల దాదాపు నశించిపోయిన జంతువుల్లో జింక. పులుల విషయానికి వస్తే 1960లో దాదాపు 3,000 పులులు వేటగాళ్ళ వాత పడ్డట్టు రికార్డులున్నాయి. ఆసియా సింహాల సంఖ్య 300లకు కుంచించుకుపోయి, ఇప్పుడవి ఒక్క 'గిర్ శరణాలయానికి' మాత్రమే పరిమితమై పోయాయి. ఒకప్పుడు దేశ వ్యాప్తంగా కనిపించిన చిరుతపులులు ఇప్పుడు దాదాపు కనుమరుగై పోయాయి. ఎత్తయిన లడక్ కొండల మధ్య చలివణికించే శీతల ప్రదేశంలో నివసించే టిబెట జింకలు కూడా మనిషి దురాశకు బలికాక తప్పడం లేదు. 'షాటూష్' శాలువలు తయారు చేయడానికి పనికి వచ్చే వీటి రోమాల కోసం ఈ జింకలు ఏటా 20,000కు పైగా చంపబడుతున్నాయి.''

''చాలా భయంకరం. దీన్ని ఆపడానికి మనమేమీ చేయలేమా నాన్నా,'' అని అడిగింది వీణ.

''మొదట ఏం జరుగుతున్నదీ తెలుసుకోవాలి. చట్టబద్ధంగా నిషేధించబడినప్పటికీ పులి చర్మాలు, ఏనుగు దంతాలు, జింక రోమాలు మొదలైన వాటితో తయారయ్యే వస్తువుల వ్యాపారం రహస్యంగా సాగుతూనే ఉంది. ఆ వస్తువులను కొనకుండా ఉండడం ద్వారా మనం, ఆ జంతువుల వేట ఆపడానికి పరోక్షంగా దోహదపడినవారమవుతాం. ఈ భూమి మనకే కాదు; జంతువులకు కూడా సొంతం. దీనిపై నివసించే హక్కు జంతువులకూ ఉందన్న సంగతి గుర్తుంచుకోవాలి,'' అన్నాడు ఆమె తండ్రి.

Let's paint a better world



Let's save endangered species





PETROLEUM CONSERVATION RESEARCH ASSOCIATION
10, Bhikaji Cama Place,
New Delhi 110066.
E-mail : pcra@pcra.org

Children : Write a slogan on the subject & get prizes!



చందమామ సంపుటి: 58 డిసెంబర్ 2005 సంచిక: 12



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20
Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్'పేరిట పంపండి.

For booking space in this magazine please contact:
CHENNAI Shivaji : Ph : 044-22313637 / 22347399
Fax: 044-22312447, Mobile : 9841277347
email : advertisements @chandamama.org
DELHI : OBEROI MEDIA SERVICES, Telefax (011) 22424184
Mobile : 98100-72961, email : oberoi@chandamama.org

© The stories, articles and designs contained in this issue are the exclusive property of the Publishers. Copying or adapting them in any manner/ medium will be dealt with according to law.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

భవిష్యత్తును ఎదుర్కొనే మనోబలం!

ప్రశాంత జీవనానికి పేరుగాంచిన దేశం మనది. అయితే, గత సంవత్సర కాలంగా వరదలు, వెల్లువలు, భూకంపాలు, సునామీలు అంటూ భయంకర ప్రకృతి వైపరీత్యాలు దేశ ప్రజల శాంతి సుఖాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి!

మహారాష్ట్ర, గుజరాత రాష్ట్రాలను అనూహ్యమైన వరదలు ముంచెత్తాయి. ప.బెంగాల్, ఒరిస్సా, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోనూ వెల్లువలు, వరదలు ఉప్పొంగి అపార ప్రాణ, ఆస్తి నష్టాలను కలిగించి జన జీవితాన్ని అతలాకుతలం చేశాయి. జమ్మూ-కాశ్మీర్‌ను కుదిపేసిన భూకంపం వేలాది మందిని పొట్టన పెట్టుకున్నది.

దీపావళికి ముందు రోజు దేశరాజధాని ఢిల్లీలో పేలిన మూడు వరుస బాంబులు అనేక ప్రజల ప్రాణాలను బలిగొన్నాయి.

పర్యావరణ సమతౌల్యాన్ని దెబ్బతీసి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీసే మానవ తప్పిదాల గురించి మనం పదే పదే చెప్పుకుంటూనే ఉన్నాం. ఈ విషయం గురించి గత సంచికలోనూ ప్రస్తావించాం. వీటికి తోడు కొన్ని తీవ్రవాద సంస్థల అమానుష ఘాతుక చర్యలు అమాయకుల ప్రాణాలను బలిగొనడం ఎంతైనా గర్హించ తగ్గ విషయం. క్షీణిస్తున్న మానవతా విలువలే దీనికి కారణం. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయాలి. మానవతా విలువల పట్ల యువతరంలో విశ్వాసం పాదుకొల్పాలి. మన దృక్పథంలో మంచి మార్పు రావాలి.

లక్షలాది మంది బాధితుల ఆవేదనలో పాలుపంచుకుంటూ, రానున్న నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ భవిష్యత్తును ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్నీ, మనోబలాన్నీ కలిగించగలదని విశ్వసిస్తున్నాం.

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



పాఠకులకు కథల పోటీ (ఏప్రిల్)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



జమీందారు విజ్ఞత

వసంతుణ్ణి కోశాగార కాపలాదారుగా నియమించిన జమీందారు నిర్ణయానికి ఆశ్చర్యం చెందిన ఆయన భార్య కారణం అడిగింది. అందుకు జమీందారు, ''మొన్న నేను శేఖరుణ్ణి కోశాగారానికి కాపలాకు నియమించాను కదా! అర్ధరాత్రి దాటాక నేనే స్వయంగా కోశాగారం వైపు వెళ్ళాను. నిన్న ఉదయం అతడు మామూలుగా తోటపని చేస్తుండగా వెళ్ళి, 'రాత్రి ఎవరైనా కోశాగారానికి వచ్చారా?' అని అడిగాను. 'ఎవరూ రాలేదు,' అని అతడు సమాధానం ఇచ్చాడు. నేను అక్కడికి వెళ్ళి వచ్చిన సంగతి, ఆ సమయంలో గాఢనిద్రలో ఉన్న శేఖరుడికి తెలియలేదు,'' అన్నాడు.

''అలాగా!'' అంటూ ఆశ్చర్యపోయింది జమీందారు భార్య.

''అదే విధంగా వసంతుణ్ణి కాపలాకు ఉంచిన నిన్న రాత్రి కూడా అర్ధరాత్రి సమయంలో కోశాగారం కేసి వెళ్ళాను. జాగరూకతతో మేలుకుని వున్న వసంతుడు నన్ను చూసి పలకరించాడు. తెల్లవార్లూ కాపలా కాసినప్పటికీ, మరునాటి ఉదయం తోటపని చేయడానికి పూనుకోవడం అతడి విధేయతను సూచిస్తోంది. కాని రాత్రి నిద్రలేక పోవడంవల్లా, అధిక శ్రమ చేయడంవల్లా తోటపని చేస్తుండగా నిద్ర ముంచుకువచ్చింది. అలా నిద్రించినా వచ్చే నష్టం పెద్దగా లేదని గ్రహించి నిద్రపోయాడు. నేను పురమాయించిన రెండు పనులలో ముఖ్యమైన దానిని ఎంపిక చేసుకుని సక్రమంగా నిర్వర్తించగలశక్తి, వసంతుడిలో కనిపించింది. అందుకే అతణ్ణి కోశాగారం కాపలాదారుగా నియమించాను,'' అని వివరించాడు జమీందారు.

పి. శ్రావణ్ కుమార్, కే రాఫ్. సీ. మోహన రామా
3/394, మిట్టంవారి సందు, శ్రీకాళహస్తి - 517 644
చిత్తూరు జిల్లా (ఆ.ప్ర)



సాంబయ్య అదృష్టం

మునిపల్లె గ్రామంలో సాంబయ్య అనే రైతు ఉండేవాడు. భార్యా, పదిహేనేళ్ళ కూతురూ అతడి కుటుంబం. తండ్రి, తాతలు వదిలిపోయిన ఐదెకరాల వ్యవసాయభూమి అతడి ఆస్తి. దాపులనున్న కొండ ప్రాంతం నుంచి, ఒక నీటివాగు అతడి పొలం గుండా ప్రవహిస్తుండేది. గత నాలుగైదేళ్ళుగా వర్షాలు సరిగా కురవక పోవడంతో, ఆ చిన్న వాగు దాదాపు ఎండిపోయే స్థితికి వచ్చింది.

వాగులో బాగా నీరుండే రోజుల్లో, గ్రామస్థులతో పాటు సాంబయ్య కూడా తన పొలంలో జొన్నా, కందీ లాంటి మెట్టపైర్లతో పాటు కూరగాయలు కూడా పండిస్తుండేవాడు. ఇప్పుడు నీటికరువు మాలావడంతో, గ్రామంలోని కొందరు, ఏ కూలీనాలో చేసుకుంటూ బతకవచ్చునని, పట్టణానికి వలస పోవడం ప్రారంభించారు.

కాని, సాంబయ్య ఆలోచనలు మాత్రం – ఎక్కడో దండకారణ్య ప్రాంతాల దొరుకుతున్న మణిమాణిక్యాల మీదనే ఉన్నది. నెలరోజుల క్రితం అతడు ఇంటి అవసరాల కోసం పచారీ వస్తువులు కొనితెచ్చేందుకు పట్నం వెళ్ళి, ఆ రాత్రికి ఒక సత్రంలో దిగాడు. ఆ సమయంలో సత్రంలో ఉన్న ప్రయాణీకులు కొందరు, ఆ అరణ్య ప్రాంతాన దొరుకుతున్న విలువైన మణుల గురించి వింతగా చెప్పుకోసాగారు.

ప్రయాణీకుల్లో ఒకడు పెద్దగా నిట్టూర్చి, "దేనికైనా అదృష్టం వుండాలి! నా దూరపు బంధువుల్లో ముగ్గురు వాటి కోసం ఆ ప్రాంతాలకు వెళితే ఒక్కడికి మాత్రం ఆ విలువైన మణులు దొరికాయి. మిగిలిన ఇద్దరూ అనారోగ్యాలకు గురై ఇళ్ళకు తిరిగి వచ్చారు," అన్నాడు.

ఇది విన్న ప్రయాణీకుల్లో మరొకడు పెద్దగా ఆవులించి, "ఎవడికైనా తను అదృష్టవంతుడో కాదో తెలుసుకోవాలంటే ఇల్లొదిలి కొంత సాహసం చేయక తప్పదు," అన్నాడు.

డి. శంభుదాసు

"అంతేమరి! సాహసి లక్ష్మి అన్నారు కదా," అంటూ మిగిలినవాళ్ళు అతడికి వంతపాడారు.


ఈ సంభాషణ విన్న సాంబయ్య వెంటనే ఒక నిర్ణయానికొచ్చాడు. అతడు ఇల్లు చేరుతూనే భార్యను పిలిచి, సత్రంలో జరిగింది చెప్పి, "కొద్దికాలం పాటు, మీ అన్నగారి ఊరెళ్ళి అక్కడ ఉండండి. ఈ మణుల విషయంలో నా అదృష్టం ఎలా ఉంటుందో తేల్చుకోబోతున్నాను," అన్నాడు.

సాంబయ్య మొండితనం గురించి బాగా ఎరిగిన అతడి భార్య, భర్తతో చెప్పకుండా తన అన్నకు కబురు చేసింది. ఆయన మర్నాటికల్లా వచ్చి సంగతి తెలుసుకుని, సాంబయ్యకు దురాశ కీడుకు దారితీస్తుందని చెప్పి, "ఏ ప్రాంతానా సంవత్సరాల తరబడి అసలు వానలంటూనే లేకుండా పోవు. నాలుగైదు నెలల్లో రానున్న తొలకరికి వానలు ఇక్కడ కురవొచ్చు," అని హితవు చెప్పాడు.

అయినా, సాంబయ్య, బావమరిది మాటలు పెడచెవిని పెట్టి, మణులు సంపాయించేందుకు అరణ్యమార్గం పట్టి, ఆరునెలలు మరి కొందరితో పాటు వాటి కోసం వెతికి వేసారి, అనారోగ్యానికి గురై ఇంటికి తిరిగివచ్చాడు.

అతడు కోలుకుని మామూలు మనిషి కావడానికి రెండు వారాలు పట్టింది. అంతలో ఆ చుట్టుపక్కల జడివానలు ప్రారంభమయినై. అతడి పొలం గుండా ప్రవహించే నీటివాగు, కొండల మీది నుంచి చిన్న చిన్న రాళ్ళతో పాటు సెలయేరులా ప్రవహించసాగింది.

ఎడతెరిపి లేని ఆ నీళ్ళధాటికి సాంబయ్య పొలంలోనూ మోకాళ్ళలోతు నీళ్ళు నిండాయి. అంత నీళ్ళతో పొలం దున్నడానికి వీలు కాదు గనక, పొలంగట్లు తెగగొట్టాడు సాంబయ్య. అతడు పొలంలోకి వచ్చి చేరిన రాళ్ళను ఏరి పారేస్తూండగా, ఒకచోట చెల్లాచెదరుగా పడివున్న చిన్న రాళ్ళలో రెండు రాళ్ళు మెరుస్తూ కంటబడినై. అతడు వాటిని ఆత్రంగా తీసుకుని ఇంటికి వెళ్ళి, బావమరిదికి చూపించాడు. ఆయన వాటిని కొద్దిసేపు పరీక్షగా చూసి, "ఇవి సానబట్టని మణులు. చూశావా, ఎక్కడో కాదు, నీ అదృష్టం నీ పొలంలోనే ఉన్నది!" అన్నాడు.



వేళాకోళం

చారులత, చామలత ఇరుగు పొరుగు ఇళ్ళవాళ్ళు. ఇద్దరూ నడివయస్కులు. మంచి చదువూ సంధ్యలున్నవాళ్ళు. వాళ్ళ భర్తలు మంచి నేర్పూ, దక్షతా గలవాళ్ళవడంతో చేస్తున్న వ్యాపారాల్లో రెండు చేతులా సంపాయిస్తున్నారు.

ఇంటిపనులు ముగియగానే, ఇద్దరు ఆడవాళ్ళూ, ఏదో ఒకరి ఇంటి అరుగు మీద కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడుకునేవాళ్ళు. చూడడానికి స్నేహితురాళ్ళుగా కనిపించినా ఇద్దరికిద్దరూ మరొకరిని వేళాకోళం పట్టించాలని ప్రయత్నించేవాళ్ళు.

ఒకనాటి చల్లని సాయంత్రం వేళ ఇద్దరూ తీరిగ్గా కూర్చుని మాట్లాడుకుంటున్న సమయంలో, వాళ్ళ భర్తల ఊసొచ్చి చారులత, ''ఈమధ్య కొన్నాళ్ళుగా మా ఆయన నన్ను లోగడంత ప్రేమగా, ఆదరంగా చూడడంలేదు,'' అన్నది.

దానికి చామలత, ''అమ్మో, మరి! చూశావా, మా ఆయన ప్రవర్తన, మీ ఆయన ప్రవర్తనకు పూర్తిగా విరుద్ధం. నన్ను గతంలో కంటే, ఈమధ్య కొంత కాలంగా మరింత ప్రేమగా, ఆదరంగా చూస్తున్నారు,'' అన్నది.

ఇది వింటూనే చారులత, ''అమ్మో, మరి మీ ఆయన మిఠాయి వ్యాపారిగదా!'' అన్నది.

–భూపాల శాంతలక్ష్మి





స్నేహితుడి చలవ!

కూనవరం అనే ఒక మారుమూల గ్రామంలో రామయ్య, సోమయ్య, కామయ్య అనే ముగ్గురు స్నేహితులు ఉండేవారు. వ్యవసాయదారులైన ఆ ముగ్గురిలో రామయ్య, సోమయ్యలు తెలివైనవాళ్ళు. అయితే, కామయ్య మాత్రం ఆ ఇద్దరి స్నేహితుల సలహా లేనిదే చిన్న పని కూడా చేసువాడు కాదు. పొలం పనులకు సంబంధించినదైనా, ఇంటి సమస్యలకు సంబంధించినదైనా సరే మిత్రులను సంప్రదించకుండా ఒక నిర్ణయానికి వచ్చేవాడు కాదు. బాల్యస్నేహితుడైన కామయ్య, తమ మీద చూపిస్తున్న నమ్మకానికి తగ్గట్టుగా, ఆ ఇద్దరు స్నేహితులు కూడా సరైన సలహాలిస్తూ అతనికి సాయపడేవారు.

ఒకయేడు పంటలు బాగా పండాయి. రాజధాని నగరంలో జరిగే వసంతోత్సవాలకు వెళ్ళి రావాలనుకున్నారు రామయ్య, సోమయ్యలు. ఆ సంగతి తెలిసిన కామయ్య, వారిని కలుసుకుని తను కూడా వస్తానన్నాడు.

"చాలా దూరప్రయాణం. వెళ్ళేది కొత్త ప్రదేశం. అనుకోని ఇబ్బందులు ఎదురైతే నువ్వు తట్టుకోలేవు" అని మిత్రులు ఎంత వారించినా వినకుండా, "మీరుండగా నాకేం భయం? నేనూ వస్తాను," అని పట్టుబట్టి వారివెంట బయలుదేరాడు కామయ్య.

మూడు రోజుల ప్రయాణం తరవాత ముగ్గురు మిత్రులూ ఒక అడవిగుండా వెళుతున్నారు. రెండు కొండల నడుమ చిన్న ఏరు పారుతోంది. దాన్ని దాటడానికి అక్కడున్న పుట్టిలో ముగ్గురు మిత్రులూ ఎక్కికూర్చున్నారు. పుట్టి నాలుగు బారలు సాగిందో లేదో ఏరు పొంగసాగింది. ఎగువ ఎక్కడో కురిసిన వర్షం కారణంగా నదీ ప్రవాహం ఉధృతం కాసాగింది. దిగ్భ్రాంతి చెందిన ముగ్గురు మిత్రులు ఒకరినొకరు, గట్టిగా పట్టుకున్నారు. ప్రవాహవేగానికి పుట్టి ఎటో కొట్టుకుపోయింది.

అలా ఎంతదూరం వెళ్ళిందో తెలియదుగాని, స్పృహలోకి వచ్చి, కళ్ళు తెరిచే సరికి

కళానికేతన్ బాలు

వాళ్ళొక దీవిలో చిక్కుకున్నారు. ఒకవైపు కాలు కదపలేని నీరసం; మరోవైపు దహించి వేస్తున్న ఆకలి. దాపులనే విరగకాచిన ఒక మామిడి చెట్టు కనిపించడంతో రామయ్య వెళ్ళి ఒక పండును అందుకోబోయాడు.


అంతలో, "ఎవడ్రావాడు, నా అనుమతి లేకుండా నా చెట్టు పండు కోసేది?" అంటూ ఒక భూతం చెట్టుపై నుంచి కిందికి దూకింది.

భూతాన్ని చూడగానే హడలిపోయిన మిత్రులు మళ్ళీ ఏట్లోకి దూకడానికి ఉరకబోయారు. వాళ్ళ భయాన్ని చూసి పరమానందంతో దిక్కులు పిక్కటిల్లేలా నవ్వుతూ, "భయపడకండి. ఇలారండి, మిమ్మల్నేం చెయ్యను," అన్నది భూతం.

ముగ్గురూ భయం భయంగా దాన్ని సమీపించారు. "ఈ దీవిలోకి మీరెలా వచ్చారు?" అని అడిగింది భూతం. ముగ్గురూ జరిగిందంతా వివరించారు. అంతా విన్న భూతం వాళ్ళ మీద జాలిపడి, తినడానికి మామిడి పళ్ళనిచ్చింది. ఆకలి తీరాక మిత్రులు భూతానికి కృతజ్ఞతలు చెప్పారు. వాళ్ళ మంచితనానికి మురిసిపోయిన భూతం, "మీరు ఇక్కడి నుంచి కాలినడకన ఎక్కడికి వెళ్ళాలన్నా సాధ్యం కాదు. అందువల్ల మీకు మనిషికో వరం ఇస్తాను. అయితే, ఒక నిబంధన. ముగ్గురూ ఒకే వరం కోరకూడదు. అడగండి మరి," అన్నది.

"నన్ను నా భార్యాపిల్లల వద్దకు చేర్చు," అన్నాడు రామయ్య. మరుక్షణమే అతడు ఇల్లు చేరాడు.

"రానే వచ్చాను, వసంతోత్సవాలు చూసి వెళతాను. నన్ను రాజధానికే చేర్చు," అన్నాడు



సొవు య్య. భూ తం 'అలాగే'అంటూ అతన్ని రాజధానికి చేర్చింది.

కావు య్య వంతు వచ్చింది. కాని అతనికి ఏం వరం కోరాలో ఓ పిట్టాన తోచలేదు. వు ని షికో వరం కోరుకుని ఇద్దరూ వెళ్ళిపోయారే! ఇప్పుడు నేనేం వరం కోరాలో ఎవరిని అడ గను ? ఏం వరం కోరను ? అను కుంటూ సిత మతం కాసాగాడు. ఆఖరికి అద్భుతమైన ఆలో చన తోచినట్టుగు, "అడగనా?" అన్నాడు. "అవు ను, ఆలస్యం దేనికి?" అన్నది భూ తం.

"నాకు ఏం వరం అడగాలో తోచడం లేదు. అందు కు నా వి త్రు ల సలహా అడగాలి. కాబట్టి వాళ్ళిద్దరినీ వు ళ్ళీ ఇక్కడికి రప్పించు," అన్నాడు కావు య్య.

వు రు క్షణవే భూ తం-రావు య్య, సొవు య్య లను అక్క డికి తెచ్చి వదిలి, అదృశ్యవై పోయి ంది.

జరిగింది గ్రహించిన ఇద్దరు వి త్రు లు, "ఏవి టి కావు య్యా, ఇలా చేశావు" అని బాధతో నిట్టూర్చి, స్వస్థలం చేరు కునే వూ ర్గం ఏవి టా అని దిగు లు గా ఆలోచించసాగారు.

కొంతసేపటికి, "అడిగావా, నీ వి త్రు లను సలహా!" అంటూ భూ తం వు ళ్ళీ అక్కడ ప్రత్యక్షవు యి ంది. కావు య్య నోరు తెరవ లేదు. ఇద్దరు వి త్రు లకు ప్రాణం లేచి వచ్చి నట్టయి ంది. "ప్రతిదానికీ వు ర్మళ్ళీ సలహా లడగడం ఇతని స్వభావం. ఇతడు వు ళ్ళీ రోజూ సలహాలడిగే, వూ ఊరి గ్రావు దేవత గుడి ముందున్న రావి చెట్టు కిందికి ఇతన్ని చేర్చు. నీకు పుణ్యవు ంటు ంది. అలాగే వు వు ్మళ్ళీ వే వు కోరు కున్న ప్రదేశాలకు చేర్చా వంటే నీ పే రు ఈ జన్మకు వు రిచిపోవు," అని భూ తాన్ని వేడు కున్నారు.

భూ తం నవ్వి, కావు య్యకేసి తిరిగి, "సల హాలు తీసు కోవడంలో తప్పులేదు. అయి తే, మన మంచి చెడ్డలు మనమే ఆలోచించి నిర్ణ యాలు తీసు కోవడం అవసరం. వు ందవు తు లమై ప్రతిదానికీ ఇతరుల సలహాల మీద ఆధార పడితే, వు నం చిక్కుల్లో పడడంతో పాటు ఎదు టివారూ ఇబ్బంది లపాలు కాక తప్పదు!" అంటూ వు గ్గురు వి త్రు లనూ వారు వారు కోరిన స్థానాలకు చేర్చింది.





రాకాసిలోయ

4

[కేశవుడు వింత జంతువు నెక్కి భయంకర మృగాలను దాటుకుని కొండమీదికి పారిపోయాడు. అక్కడ చీకటి కమ్ముకున్న ఒక గుహలో మాంత్రికుడొకడు కేశవుడికి కాలభైరవుడి విగ్రహాన్ని చూపించి, దాని కళ్లల్లో అడవిలో జరుగుతున్న కోలాహలాన్ని కేశవుడు చూసేలా చేశాడు. మనిషి తలా, గబ్బిలం రెక్కలూ ఉన్న ఒక ఆకారం రాజభటులను భయభ్రాంతులను చేసి తరుముతున్నట్టు కేశవుడికి కనిపించింది. -తరవాత]

రాజభటులకు హడలెత్తించి, వాళ్ళు అడవిలో చెల్లా చెదురుగా పారిపోయేటట్టు చేస్తున్న భీకరాకారాన్ని చూసి కేశవుడు పొందిన ఆశ్చర్యం అంతా ఇంతా కాదు. గబ్బిలానికున్నట్టు రెక్కలున్న మనిషి ఉంటాడనిగాని, లేక గబ్బిలానికి మనిషి తలలాంటిది ఉంటుందనిగాని, వాడు ఏనాడూ విని ఉండలేదు. కాని, ఇప్పుడు స్వయంగా అలాంటి వింత ఆకారం ఉన్నట్టు చూశాడు. ఇది వాస్తవమా లేక మాంత్రికుడు తన మంత్రశక్తి చేత తనకు కలిగిస్తున్న భ్రమా?

“వత్సా, కేశవా! చూశావా, కాలభైరవుడి శక్తిసామర్థ్యాలు? ఇక నీ తండ్రికి ఇప్పట్లో రానున్న ప్రమాదం ఏమీ లేదు. రాజభటులు తిరిగి చూడకుండా బ్రహ్మాండం పారిపోతారు. నిన్నూ, నీ ముసలి తండ్రినీ కాపాడే భారం నాదని లోగడే నీకు అభయం ఇచ్చాను గదా! ఏదీ నీ భుజం మీద ఉన్న అంబులపొదిని పక్కకు తొలగించు, సంశయ నివారణ చేసుకోవాలి,” అన్నాడు మాంత్రికుడు.

ఆసరికి కేశవుడికి మాంత్రికుడి మీద ఎంతో కృతజ్ఞతాభావం కలిగింది. రాజభటుల



పొలపిడకుండా తన తండ్రిని అతడు కాపాడాడని కేశవుడు నమ్మాడు. అందువల్ల మాంత్రికుడు అడగటమే తడవుగా అతడు భుజం మీది నుంచి అంబులపొదిని పక్కకులాగాడు.

మాంత్రికుడు కేశవుడి భుజాన్ని కొద్దిసేపు కన్నార్పకుండా చూసి, "అహ్హహ్హా! వత్సా, అదృష్టవంతుడివి. నీది అమోఘమైనజాతకం. నీ దెబ్బకు తిరుగులేదు. మూపుమీద మహారాజయోగాన్ని మోస్తూ, ఈ లోకంలోకి వచ్చావా" అంటూ కేశవుడి వీపు నిమిరి, "అయినా, ఆవగింజంత సంశయం మాత్రం ఎందుకుండాలి? ఇప్పుడే తేల్చుకుందాం," అంటూ గుహ నుంచి గబగబా బయటికి వెళ్ళాడు.

మాంత్రికుడికి అంత ఆనందాన్ని కలిగించిన విశేషం ఏమిటో చూసేందుకు కేశవుడు తన భుజాన్ని ముందుకు వంచి పరీక్షించాడు. అక్కడ ఏవిధమైన పుట్టుమచ్చలు గాని, ఇతర గుర్తులు గాని అతడికి కనిపించలేదు. తన కళ్ళకు కనిపించని గుర్తులేవో మాంత్రికుడికి కనిపించి ఉండవచ్చని కేశవుడు అనుకుంటున్నంతలో, మాంత్రికుడు ఏదో ఆకులను అరచేతిలో నలుపుతూ అమితోత్సాహంతో అక్కడికి వచ్చి, "వత్సా, ఆ పుట్టుమచ్చ నీ కంటికి కనబడేదికాదు. ఇదిగో, ఈ ఆకు పసరు రాయనీ, నువ్వుకూడా దాన్ని చూడవచ్చు," అంటూ పసరును కేశవుడి భుజానికి రాశాడు.

పసరు తగలగానే కేశవుడి భుజంమీద పడగవిప్పిన నల్లనిపాము ఆకారం ఒకటి కనిపించింది. దాన్ని చూస్తూనే మాంత్రికుడు బ్రహ్మానందం పొంది, "వత్సా, కేశవా! ఇక మనకు వశ్యంకాని శక్తి అంటూ ఏదీలేదు. కాలభైరవుడు, ఆదిభైరవుడు, ఉన్మత్త భైరవుడు ... అందరూ మన ఇంటి పాలేళ్ళు కాబోతున్నారు," అని పెద్దగా మంత్రం జపిస్తూ కాలభైరవుడి విగ్రహం ముందు సాష్టాంగపడి, చూస్తుండగానే ఉపాసనా తన్మయత్వంలో కళ్ళు మూశాడు.

కేశవుడు మాంత్రికుడు కళ్ళు తెరుస్తాడేమో అని చూస్తూ అక్కడే నిలబడ్డాడు. కాని, పావుగంట కాలం గడిచినా అతడిలో చలనం కనిపించలేదు. కేశవుడికి ఎందుకనో హఠాత్తుగా భయం కలిగింది. ఒకవేళ మాంత్రికుడు తనను కాలభైరవుడికి బలి చెయ్యటానికితెచ్చాడేమో అనుకున్నాడు. ఈ అనుమానం కలగ్గానే కేశవుడు అప్రయత్నంగా తన అయ్యు

ధాలకోసం చూశాడు. కత్తీ, విల్లంబులూ గుహవాకిలి దగ్గిర అతడికి కనిపించినై. కేశవుడు ఒక్క దూకున అక్కడికి వెళ్ళి, వాటిని తీసుకునేందుకు వంగాడు. అంతలో, "ఆగు, కేశవా, తొందరపడకు!" అన్న హెచ్చరిక అతడికి వినిపించింది. కేశవుడు తల ఎత్తి ముందుకు చూశాడు. ఎదురుగా దాదాపు ఇరవైఏళ్ళ వయసుగల యువకుడొకడు నిలబడి ఉన్నాడు.

"నువ్వెవరివి? ఇక్కడికెలా వచ్చావు?" అన్నాడు కేశవుడు ఆశ్చర్యంగా.

"నేను బ్రహ్మదండి మాంత్రికుడి శిష్యుణ్ణి. నేను ఎక్కడినుంచీ రాలేదు, ఇక్కడే ఉంటాను," అన్నాడు యువకుడు.

"ఎవరు బ్రహ్మదండి మాంత్రికుడు?" అని అడిగాడు కేశవుడు.

"ఓహో అమాయకుడా, ఆమాత్రం అర్థం కాలేదూ?" అంటూ యువకుడు కాలభైరవుడి విగ్రహం ముందు సొమ్మసిల్లి పడివున్న మాంత్రికుణ్ణి చూపించాడు.

"హఠాత్తుగా ఆకాశం నుంచి ఊడిపడ్డట్టు నువ్వు కనబడటంతో నేను కాస్త భయపడ్డాను, మిత్రమా!" అన్నాడు కేశవుడు కత్తినీ, విల్లంబులనూ తీసుకుంటూ.

"ఆ కాస్త భయం పడ్డంకూడా ఈ క్షణం నుంచి మరిచిపోవాలి. లేకపోతే నువ్వు రానున్న ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోగలవు?" అన్నాడు యువకుడు.


"ఏమిటి రానున్న ప్రమాదం?" అని అడిగాడు కేశవుడు ఆశ్చర్యంగా. అతడికి వింతజంతువు మాయమై కనపడని నిమిషం నుంచీ, తను చిక్కుల్లో పడ్డానన్న సంగతి గుర్తొచ్చింది. దాని కోసం చుట్టూ కలయ చూశాడు. కాని, అది ఆ చాయల ఎక్కడా ఉన్నట్టు లేదు.



"దేనికోసం చూస్తున్నావు?" అని అడిగాడు యువకుడు.

"ఒక వింతరకం జంతువునెక్కి నేనిక్కడికి వచ్చాను. అదేమైందా అని చూస్తున్నాను," అన్నాడు కేశవుడు.

యువకుడు పెద్దగా నవ్వి, "ఆ వింత జంతువును, నేనే! నేను బ్రహ్మదండి మాంత్రికుడి శిష్యుణ్ణని చెప్పానుగదా. నా పేరు జయమల్లు. నా వల్లనే నువ్వు ఇన్ని ప్రమాదాలకు లోను కావలసివచ్చింది గనక, నిన్ను నా శక్తి కొద్దీ కాపాడేందుకు ప్రయత్నిస్తాను," అన్నాడు జయమల్లు.



జయమల్లు మాటలు వింటూనే కేశవుడు, గురుశిష్యుల మధ్య ఏదో విరోధభావం వున్నదని గ్రహించాడు. అతడు గుహ లోపలికి తిరిగి చూశాడు. బ్రహ్మదండి మాంత్రికుడు కాలభైరవుడి విగ్రహం ముందు రాయిలా కదలా మెదలక పడివున్నాడు.

"అతడు మనం ఏం మాట్లాడుకున్నా వినే స్థితిలో లేడు. అతణ్ణి భక్తిమైకం కమ్మింది. మనం లేపకుండా వుంటే, సూర్యాస్తమయం వరకూ అలాగే మూడిపోతాడు," అన్నాడు జయమల్లు.

"అలాగా? నా కేదో ప్రమాదం రానున్నదన్నావు, ఎవరి నుంచి?" అని అడిగాడు కేశవుడు.

జయమల్లు బ్రహ్మదండి మాంత్రికుడికేసి వేలు చూపాడు.

"అయితే, నేను ఇప్పుడే కొండ దిగి పారిపోతాను. నువ్వు ఆపగల వాళ్ళెవరు?" అన్నాడు కేశవుడు.

జయమల్లు చిరునవ్వు నవ్వుతూ, కేశవుణ్ణి భుజం పట్టుకుని గుహ ముందు నుంచి దూరంగా తీసుకుపోయి, "ఒకసారి ఈ బ్రహ్మదండిగాడి చేతిలో పడినవాడు తప్పించుకుపోలేడు. నా సంగతేమనుకుంటున్నావు? మనం వాణ్ణి హతం చేసి తప్ప ఇక్కణ్ణించి ప్రాణాలతో పారిపోలేం," అన్నాడు.

"అయితే, ఆ పని ఇప్పుడే చేస్తాను. వాడు మైకంలో వుండగానే కత్తితో తల నరుకుతాను," అంటూ కేశవుడు కత్తి పైకెత్తి గుహకేసి వెళ్ళబోయాడు.

జయమల్లు కేశవుడి భుజం పట్టుకుని ఆపుతూ, "తొందరపడకు కేశవా. మన ఇద్దరం ఏకమయితే, వాణ్ణి ఏనాడైనా చంపవచ్చు. ఇప్పుడు నువ్వు వాణ్ణి చంపి పొందబోయే లాభం ఏముంది? నువ్వు కొండ దిగి అడవిలోకి పోగానే రాజభటులు నిన్ను శత్రు దేశపు గూఢచారివని పట్టుకుంటారు, తెలిసిందా?" అన్నాడు.

"రాజభటుల్ని మనిషితలా, గబ్బిలంలా రెక్కలూ వున్న ఒక భయంకరాకారం అడవిలో నుంచి తరిమేసిందిగదా?" అన్నాడు కేశవుడు.

ఈ మాటలకు జయమల్లు బిగ్గరగా నవ్వాడు. తరవాత కేశవుణ్ణి ఒక ఎత్తయిన ప్రదేశానికి తీసుకుపోయి, దిగువగా వున్న అడవికేసి చెయ్యి చూపిస్తూ, "జాగ్రత్తగా చూడు! ఎంతమంది రాజభటులు నీ కోసం అడవిలో చెట్లూ, పుట్టలూ గాలిస్తున్నారో," అన్నాడు.

కేశవుడికి అంతా చిత్రంగా ఉన్నది. జయ మల్లు చెప్పినదాంట్లో అబద్ధం ఏమీ లేదు. గుర్రాలమీద కొందరూ, కాలి నడకన కొందరూ, రాజభటులు అడవిలో చెట్టూచేమా, పుట్టలూ పొదలూ వెతికి చూస్తున్నారు.

''అయితే, ఇందాక మాంత్రికుడు నాకు కాలభైరవుడి కళ్ళల్లో కనబడేలా చేసిందంతా వట్టి మాయ అన్నమాట!'' అన్నాడు కేశవుడు బాధగా.

''కాక మరేమిటనుకున్నావ్? నన్ను వింత మృగంగా మార్చి నీదగ్గిరకు పంపినదీ వాడే. నిన్ను చిక్కుల్లో పడేలా చేసి, ఈ కొండమీదికి రప్పించమన్నాడు. అందుకు నేను సహాయపడక తప్పలేదు. నీ కుడి భుజంమీద ఉన్న పుట్టుమచ్చ - పడగవిప్పిన సర్పం - అతణ్ణి ఆనందంతో ఒళ్ళు మరిచేలా చేసింది. నీ ద్వారా మాత్రమే వాడు కోరుతున్న అష్ట ఐశ్వర్య శక్తుల్ని వశపరచుకోగలడు. అందుకు నిన్ను ఉపయోగించుకోబోతున్నాడు. తెలిసిందా?'' అన్నాడు జయమల్లు.

''ఏమిటా అష్ట ఐశ్వర్య శక్తులు? వాటి కోసం నాకెలాంటి పరీక్ష పెట్టబోతున్నాడు?'' అని అడిగాడు కేశవుడు.

జయమల్లు చిరునవ్వు నవ్వి, కేశవుడికేసీ చూస్తూ కొంచెం సేపు ఊరుకుని, తరవాత అతడి రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకుని, ''కేశవా, ఈనాటి నుంచి మనం ఆప్తమిత్రులం. ఏది కానీ మన స్నేహాన్ని భగ్నం చెయ్యలేదు. నువ్వూ, నేనూ కూడా ఈ బ్రహ్మదండి మాంత్రికుడి వల్ల ప్రమాదానికి లోను కాబోతున్నాం. కాని, ఇద్దరం ఏకమై కలిసికట్టుగా ఉంటే, వాడు మనమేమీ చెయ్యలేడు. అంతే




కాక, వాడు సింపొల్లు ంచాలని ప్రియ త్ని స్తున్న అవూ నుషి శక్తుల్ని కావాలంటే వు నవే సింపొల్లు ంచ వచ్చు. నిన్ను వాడేవిధంగా ఉపయెూగించు కోవాలని చూ స్తున్నాడన్న విషియ ం...''

జయ వు ల్లు వూ ట పై ర్తి చేయు కుండానే కొండలో ఉరు వు లాంటి పేద్ద ధ్వని పుట్టి, ఫెళఫెళ మంటూ భయంకరంగా వ్రొ గి, కొండ అటూ ఇటూ -నీటిలో పిడువ వై గినట్టు ఊగసాగింది. పేద్దపేద్ద కొండరాళ్ళ పిల్లానికి జారసాగిన్నై కేశమత్రూ , జయ వు ల్లూ తావు నిలు చు న్న రాల్లు పిక్కనుంచి దూరంగా పరిగె త్తారు . అంతలో గు హి లోపలి నుంచి బ్రహ్మ దండి వూ ంత్రికుడు కేకలు పేడు తూ బల్లు టికి వచ్చి, అడవికేసీ చూ స్తూ, ''అహ్హ హ్హ! కాలభైరవుడిఅవ్రొ ఘుశక్తి, నా వ్రం త్ర ప్రిభావం! కొండ కుదు రు దగ్గర నుంచి కదిలిపొతు న్నది. కావాలంటే దీన్ని ఆకాశంలో పిిలా ఎగిరించ గలను ! అదు గో, చూ డండి! కొండ ఎక్కాలని చూ సీన రాజభటు లు ఏవిధంగా ప్రాణాలు అరచేత పిట్టు కుని పారిపొతు న్నారో! నేను వు ంత్రించి వదిలిన పేద్ద పేద్ద కొండరాళ్ళ వాళ్ళను వెంటబడి తరు వు తు న్నై,'' అన్నాడు .


కేశమత్రూ , జయ వు ల్లూ కొండ దిగు వకు చూ శారు . వూ ంత్రికుడు చెప్పినట్టే రాజ భటు లు అశ్వాలవీ దా, కాలి నడకనా కొండ దిగి పరిగెత్తుత్రు న్నార్రు . భూ కంపిం వల్ల అదు రు తు న్నట్టు ఊగిసిలాడు తు న్న కొండ వీ ంచి పేద్దపేద్ద రాళ్ళ దొర్లి పిల్లంలో మన్న అడవి లోకి వెళ్ళి పడుతున్నవి. వాటి తాకిడికి గుర్రా లెక్కిమన్న కొందరు రాజభటు లూ , కొందరు కాలిబంట్లూ అడకత్తెరలో చిక్కిన వక్కల్లా నలిగ పొతు న్నార్రు . బ్రహ్మదండి వూ ంత్రికుడ్రు కేశమడికేసీ పిరీ ´గా చూ స్తూ త ప్తిగా తలా డించ సాగాడు .

కేశమత్రు కొద్దికాలం నిశ్చేష్టుడై ఆ భయ ం కర ద శ్యాన్ని చూ సీ తేరు కుంటు న్నంతలో, బ్రహ్మదండి వూ ంత్రికుడ్రు అట్టహాసిం చేస్తూ, ''శిష్యా, ను వ్వూ వు న కేశమణ్ణి వు చ్చటీంపిం గు హి వు ందు న్న ఏను గు ల కొలను లోన్నెను చేర్రు ంచి తీసి కురా! స్రొ ర్యాస్తివ య్ర ం తరవాత మనం చేయవలసిన ముఖ్యమైన పనులు చాలా మన్నవి,'' అన్నాడ్రు . -(ఇంకావుంది)



ధర్మ సింహాసనం

పట్టువదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసీ నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, ఇంత అర్ధరాత్రివేళ, ఈ భయంకరమైన శ్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, ఇదేదో ఒక దేశపాలకుడైన రాజు కాక, భృత్యుడు చేయవలసీన శ్రమలా కనపడుతున్నది. ఒక వేళ నువ్వేదైనా మహిమ గల వస్తువును సంపాదించేందుకు స్వయంగా ఇంత కఠోర శ్రమకు పూనుకున్నావేమో తెలియదు. ఐతే, అలాంటి మహిమ గల వస్తువు లభ్యమైన తర్వాత, దాన్ని స్వప్రయోజనానికి ఉప



యోగించుకోవడానికి చాలా వివేకం, విచక్షణా అవసరం. అవి లేనివాడు, రాజు నవనీతవర్మ లాగా అయాచితంగా లభించిన మహిమ గల దాన్ని కూడా చేజేతులా జారవిడుచుకోవడం జరుగుతుంది. ఆ రాజు కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పసాగాడు:

ప్రణవగిరి రాకుమారుడు నవనీతవర్మ, వివేచనశర్మ అనే ఒక గొప్ప పండితుడి గురుకులంలో విద్యాభ్యాసం ముగించాడు. గురువు అతడికి వీడ్కోలు చెబుతూ, "నాయనా, నువ్వీ గురుకులంలో సంపూర్ణ విద్యావంతుడివయ్యావు. మరికొద్ది కాలంలో నువ్వు ప్రణవగిరి రాజ్యానికి పట్టాభిషిక్తుడివి కాబోతున్నావు. రాజైన వ్యక్తి ఎన్నో సమస్యల్ని విజ్ఞతతో, చతురతతో పరిష్కరించవలసి ఉంటుంది. అందుకు నేను నీకు ఒక రాగిసింహాసనాన్ని కానుకగా ఇస్తాను. అది మహిమ గల అపూర్వసింహాసనం. ఏదైనా క్లిష్టమైన సమస్య ఎదురైనప్పుడు దానిపైన సమస్యకు సంబంధించిన వ్యక్తిని ఆసీనుణ్ణి చేస్తే, ఆ సమస్యకు చిటికెలో పరిష్కార మార్గం చెబుతుంది. భవిష్యత్తులో, ఆ సింహాసనం అవసరం తీరిందని భావిస్తే, దాన్ని నాకు తిప్పి పంపు," అని చెప్పి దీవించి, సింహాసనాన్ని నవనీతవర్మకు బహూకరించాడు.

గురువు తన పట్ల చూపిన ఆప్యాయతకూ, అభిమానానికీ పరవశించిపోయిన నవనీతవర్మ సింహాసనంతో రాజధాని చేరి, తండ్రి తర్వాత రాజ్యాధికారానికి వచ్చాడు. అతడు గురువు బహూకరించిన రాగి సింహాసనాన్ని, తాను కూర్చునే సింహాసనం పక్కనే అమర్చాడు. కొద్ది కాలంలోనే రాజ్యాన్ని ప్రజారంజకంగా పాలిస్తూ, మంచి పాలకుడిగా పేరు తెచ్చుకున్నాడు.

ఇలా ఉండగా—ఒకనాడు సేనాపతి ధీరమల్లు, వీరబాహు అనే గజదొంగను బంధించి విచారణ నిమిత్తం రాజు నవనీతవర్మ ముందు నిలబెట్టాడు. వీరబాహు రెండు మూడేళ్ళుగా, రాజధానీ నగరంలో రకరకాల దోపిడీలు సాగిస్తూ, రాజభటులకు కంటి మీద కునుకు లేకుండా చేశాడు. అలాంటి గజదొంగ పట్టుబడినందుకు నవనీతవర్మ చాలా ఆనందించి, వాడికి ఎలాంటి శిక్ష విధించాలా అని ఆలోచిస్తూ వీరబాహును రాగి సింహాసనం మీద కూర్చోమని ఆజ్ఞాపించాడు.

వీరబాహు రాగిసింహాసనం మీద కూర్చోగానే, "ఇతడు కరుడు గట్టిన గజదొంగ.

ఇతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించాలి!'' అని వినిపించింది.


అంతలో వేగుల నాయకుడు అక్కడికి వచ్చి, రాజుకు నమస్కరించి, ఒక పత్రం ఇచ్చాడు. అందులో, వీరబాహు దొంగతనాలూ, దోపిడీలూ చేసిన మాట నిజమే ననీ, అయితే ఆ సమయంలో అతడు ఒక్కగానొక్క హత్య కూడా చేయ లేదనీ ఉన్నది. అంతేగాక, అతడు నగరంలోని మామూలు ప్రజలను కాకుండా అక్రమార్జన పరులైన సంపన్నులను మాత్రమే దోచాడనీ, అలా దోచిన ధనాన్ని అవినీతి పరుల కారణంగా ఇక్కట్లపాలైన వారికీ, నిరుపేదలకూ పంచి పెట్టాడనీ కూడా ఉన్నది.

దానిని చదివిన నవనీతవర్మ కాసేపు తీవ్రంగా ఆలోచించి, అక్కడున్న సభాసదుల కేసీ తలతిప్పి, ''ఈ వీరబాహుని అవినీతి నిరోధక శాఖలో ప్రధానాధికారిగా నియమిస్తున్నాను,'' అన్నాడు.

రాజు నిర్ణయం విని అందరూ తెల్లబోయారు. వీరబాహు తలవంచి రాజుకు నమస్కరించి, ''మహారాజా! నా నిజాయితీ గుర్తించి, ఎంతో బాధ్యతగల పదవిలో నియమించినందుకు, చాలా కృతజ్ఞుణ్ణి,'' అన్నాడు.

మరికొద్ది రోజుల తర్వాత, మహారాజు పుట్టిన రోజు సందర్భంగా అనేక వినోద ప్రదర్శనలతో పాటు, యుద్ధ విద్యల్లో పోటీలు జరిగాయి. ఐతే, మల్లయుద్ధం, ఖడ్గయుద్ధం పోటీల్లో విజేతలు స్పష్టంగా నిర్ణయించబడినా, ధనుర్విద్య పోటీల్లో మాత్రం, ఇద్దరు యువకులు బహుమతికి అర్హులయ్యారు. బహుమతి ప్రదానం మాత్రం ఒక్కరికే చేయ





వలసిన నియమం ఉన్నది. నూరు గజాల దూరంలో ఒక చెట్టు కొమ్మకు వేలాడదీసిన పిట్టబొమ్మ కంటిలో విజయుడు, భైరవుడు అనే ఇద్దరు యువకులు తమ బాణాలను నాటారు. విజయుడు, రాజు మేనల్లుడు; భైరవుడు కోయగూడెం యువకుడు.

ఈ పరీక్షలో విజేత ఎవరో నిర్ణయించడానికి, మరోసారి ధర్మసింహాసనాన్ని ఆశ్రయించాడు, నవనీతవర్మ.

మొదట విజయుడు సింహాసనంపైఆసీనుడవగానే, "విలు విద్యలో విజేతకు అభినందనలు!" అని తీర్పు చెప్పింది.

సభలోఉన్న వారందరూ కరతాళ ధ్వనులతో, విజయుణ్ణి అభినందించారు.

అయితే, రాజు భైరవుణ్ణి కూడా రాగి సింహాసనంపై కూర్చోమని ఆదేశించాడు. ఇది అందర్నీ ఆశ్చర్య పరిచింది. రాగి సింహాసనం విజేతను నిర్ణయించిన తర్వాత, భైరవుణ్ణి సింహాసనం మీద కూర్చోమని ఆదేశించడంలో, రాజు ఆంతర్యం ఏమిటో ఎవరికీ అంతు బట్టలేదు. కానీ, చిత్రంగా, "విలు విద్యలో విజేతకు అభినందనలు!" అని రాగిసింహాసనం మరొకసారి తీర్పు చెప్పింది.

ఇది విని సభాసదులందరూ విస్తుపోయారు. నవనీతవర్మ మాత్రం చిరునవ్వుతో తల పంకించి, భైరవుణ్ణి విజేతగా ప్రకటించాడు. తర్వాత సేనాపతితో, "రేపుఉదయాన్నే, ఈ రాగి సింహాసనాన్ని, నా గురు మహదేవన శర్మగారి గురుకులాశ్రమానికి పంపించు," అన్నాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, నవనీతవర్మకు, గురు కానుకగా ఇచ్చిన రాగి సింహాసనం మహిమ గలదనడంలో ఎటువంటి సందేహానికీ తావులేదు కదా? అయినా, గజదొంగ వీరబాహు విషయంలో ధర్మసింహాసనం ఇచ్చిన తీర్పును, రాజు మన్నించలేదు. ఆ తీర్పును అలక్ష్యం చేయడం అటుంచి, ఆ గజదొంగను అవినీతి నిరోధక శాఖలో ప్రధానాధికారిగా నియమించడం అనాలోచితం కాదా? ఇక, ధనుర్విద్య పోటీల విషయానికొస్తే – అందులో విజయుడు, భైరవుడు సమఉజ్జీలన్నది ధర్మసింహాసనం నిర్ణయంగా కనబడుతున్నది. కానీ, రాజు భైరవుణ్ణి విజేతగా నిర్ణయించడం అసంబద్ధంగా కనిపించడం లేదా?

రాజు నవనీతవర్మ చేసిన ఇలాంటి అవకతవక నిర్ణయాలన్నిటినీ తలదన్నేదిలాఉంది;

ధర్మసింహాసనాన్ని తిరిగి గు రు మావద్దకు పంపిడం! ఈ సందేహాలకు సమా ధానం తెలిసీ కూడా చెప్పక పోయావో, నీ తల పగిలి పోతుంది,'' అన్నాడు.

దానికి విక్రమార్కుడు, ''గు రు మాలివేచన శర్మ బహిష్కరించిన ధర్మసింహాసనం మహిమ గలదే కాని; దానికి పరిమితులున్నాయని, రాజు నవనీతవర్మ గుర్తించాడు. గజదొంగ వీరబాహు విషయంలో సింహాసనం ఇచ్చిన తీర్పును అయన అమలు చేయకపోవడానికి కారణం, వేగుల నాయకుడు తెచ్చిన సమాచారం. అది రాజును బాగా ఆలోచింపచేసింది. వీరబాహు, అవినీతిపరులైన సంపన్నులకు సింహస్వప్నంగా, పేదల పాలిటి పెన్నిధిగా జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. అందుకే అతణ్ణి అవినీతి నిరోధక శాఖలో ప్రధానాధికారిగా రాజు నియమించాడు. ఇది, ఆయన జన జీవితాన్ని గురించిన నిశిత పరిశీలనాశక్తికి నిదర్శనం. ధనుర్విద్య పోటీల విషయంలో సింహాసనం ఇచ్చిన తీర్పు ఏమాత్రం సమంజసం అనిపించదు. ఆ ఇద్దరి యువకులు అప్పుడు కనబరచిన నైపుణ్యాన్ని పరిగణన లోకి తీసుకున్నదే తప్పి, వారి పూర్వాపరాలను పరిశీలించలేదు. విజయుడు రాజకుటుంబానికి చెందినవాడు. భైరవుడు కోయగూడెం యువకుడు. అతడు ధనుర్విద్యలో శాస్త్రీయమైన శిక్షణ పొందడానికి తగిన గురువుకాని, వసతులు గాని లేమీకాబట్టి, సహజ సిద్ధంగా అబ్బిన ధనుర్విద్యానైపుణ్యం, భైరవుడిది. ఆ కారణంవల్లే అతణ్ణి విజేతగా నిర్ణయించాడు, రాజు. ధర్మాధర్మ విచక్షణ చేయడానికి, మానవుడి వివేకబుద్ధికి సాటి అయింది సృష్టిలో మరొకటి లేదు. రాజు తన వివేకాన్నీ, లోకజ్ఞతనూ విశ్వసించాడే కాని, గుడ్డిగా ధర్మసింహాసనం ఇచ్చిన తీర్పును అమలు చేయలేదు. అందువల్లనే, ఆ సింహాసనం వల్ల ప్రత్యేకంగా ఒనగూడే ప్రయోజనం ఏదీ లేదని గ్రహించాక, దాన్ని తిరిగి గురువుకు అప్పజెప్పాలనుకోవడం సముచితమైన నిర్ణయమే అనిపిస్తుంది,'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : రాఘవరాజు పట్టాభిరామరాజు రచన]




విదేశ పూర్వగాథలు (జపాన్)

మేఘాలను తాకిన ముక్కు

జపాన ప్రధాన భూభాగం చుట్టూ ఉన్న దీవుల్లో ఒకదానిలో ఒక కొలను ఉంది. ఆ కొలనుకు అంతగా ప్రత్యేకత లేదు గాని, అందులోని చేపలకు మాత్రం ప్రత్యేకత ఉంది. అలాంటి చేపలు మరెక్కడా కనిపించవు. వాటి ముక్కులు మరీ పొడవుగా ఉంటాయి. ఆ కొలనులోని చేపలకు మాత్రం ఎందుకలా అసాధారణమైన పొడవాటి ముక్కులు ఉన్నాయి? ఈ విషయాన్ని తెలియజేసే వింత పూర్వగాథ ఇది:

ఒకానొకప్పుడు ఆ కొలను పరిసర ప్రాంతాలలో డోలు వాయించే వాడొకడు ఉండేవాడు. ఆ చుట్టుపక్కల గ్రామాలలో జరిగే పెళ్ళిళ్ళు, ఇతర వేడుకలకు వాణ్ణి డోలు వాయించడానికి పిలిచేవారు. వాడు చాలా పేదవాడు. ఒకసారి సంభవించిన భూకంపానికి వాడి గుడిసె కూలిపోయింది. దానిని బాగు చేసుకునే స్తోమతు కూడా వాడికి లేదు. చేసేదిలేక వాడు కొలను సమీపంలో ఉన్న ఒక కొండ గుహలో తల దాచుకోసాగాడు. కొంత కాలానికి ముసలితనం పైబడడంతో డోలు వాయించడానికి కూడా శక్తిలేక పోయింది. ఎవరైనా దయ తలచి ఇంత తెచ్చి పెడితే, దాన్ని తింటూ కాలం గడపసాగాడు.

ముసలివాడు అవసాన దశలో ఉండగా ఒకనాడు ఆకలితో అలమటించి పోవడం ఒక కుర్రవాడు చూశాడు. ఇంటికి వెళ్ళి ఇంత తిండి తెచ్చి పెట్టాడు. దానిని ఆబగా తిన్న ముసలివాడు, ''నాయనా, నీ ఉపకారబుద్ధి దొడ్డది. దానికేదైనా ప్రత్యుపకారం చేయాలి. ఇదిగో ఈ డోలును తీసుకో. దీనిని నా జీవితకాలంలో చాలా జాగ్రత్తగా చూసుకున్నాను. దానికి సంతసించి అది ఇటీవల నాకో వరం ఇచ్చింది. ఎవరి ముక్కునైనా చూస్తూ, 'పెక్కి, పెక్కి,' అంటూ డోలును వాయిస్తే ఆ ముక్కు పెద్దదవుతుంది. 'కిందికి, కిందికి,' అంటూ వాయిస్తే ముక్కు చిన్నదవుతుంది. తమ ముక్కులు తమ ముఖానికి తగ్గట్టు లేకుండా చిన్నవిగానో, పెద్దవిగానో ఉన్నాయని వాపోయే స్త్రీ మిత్రులు చాలా మంది ఉన్నారు. ఈ డోలును తీసుకుని, సక్రమంగా ఉపయోగించుకో. అయితే, కేవలం ఉత్సుకత కొద్దీ డోలు శక్తిని దుర్వినియోగం చేయకూడదన్న సంగతి మాత్రం మరిచిపోవద్దు. అది ప్రమాదకరం. నా అంత్యక్రియలు నీ చేతుల మీదుగా జరగాలని ఆశిస్తున్నాను,'' అంటూ కన్నుమూశాడు.





గ్రామస్థుల సాయంతో కుర్రాడు ముసలి వాడి అంత్యక్రియలను జరిపించాడు. ఆ తరవాత వింత డోలును ఉపయోగించడం ప్రారంభించాడు. గ్రామంలోని గొప్ప భూస్వామి కుమార్తెకు ముక్కు మరీ చిన్నదిగా ఉండేది. కుర్రవాడు డోలును తీసుకుని ఆమె వద్దకు వెళ్ళి ఆమె ముక్కును చూస్తూ, 'పైకి, పైకి,' అంటూ ముక్కు ముఖానికి తగినంత ప్రమాణం ఎదిగేంత వరకు వాయించాడు. దాంతో ఆ కుర్రవాడి పేరు చుట్టుపక్కల మారుమ్రోగి పోయింది. తమ ముక్కుల పరిమాణాన్ని పెంచుకోవడానికో, తగ్గించుకోవడానికో ప్రజలు తండోపతండాలుగా రాసాగారు. కుర్రవాడు ప్రసిద్ధుడయ్యాడు. దాంతోపాటు అతడి ఆదాయమూ రోజురోజుకూ పెరగసాగింది.

రెండేళ్ళు గడిచేసరికి అతడు ధనవంతుడై పోయాడు. ఒకనాడతడు కొలను సమీపంలో కూర్చుని ఉండగా ఒక వింత ఆలోచన కలిగింది. తన డోలు శక్తి ఏపాటిదో, అది ముక్కును ఎంత పెంచగలదో చూడాలనుకున్నాడు. వెల్లకిలా పడుకుని తన ముక్కు కొసను తదేకంగా చూస్తూ 'పైకి, పైకి,' అంటూ డోలు వాయించడం ప్రారంభించాడు. అతడి ముక్కు, డోలు వేగంతో పోటీపడి పెరగసాగింది. సంభ్రమాశ్చర్యాలతో అతడు 'పైకి, పైకి', అంటూ మరింత వేగంగా డోలు వాయించసాగాడు. చూస్తూండగానే ముక్కు వెదురుగడలా అలా అలా పెరుగుతూ మేఘాలను తాకే ఎత్తుకు చేరింది.

ఆ వింత దృశ్యాన్ని రెండు డేగలు చూశాయి. డోలు కుర్రవాడు చూస్తూండగానే అతడి ముక్కును రెండు సార్లు చుట్టి వచ్చాయి. అయితే, ఉన్నట్టుండి ఒక డేగ తన ముక్కుతో, వాడి ముక్కును పొడవడంతో కుర్రవాడు జివ్వుమన్న బాధతో కెవ్వుమన్నాడు. ఆ వెంటనే 'కిందికి, కిందికి,' అంటూ వీలైనంత వేగంతో డోలు వాయించసాగాడు. అయినా డేగ తన పట్టును వదలలేదు. పైపెచ్చు పైకి ఎగరడానికి ప్రయత్నించసాగింది. దాని పర్యవసానంగా డోలు కుర్రవాడు కూడా దాంతోపాటు పైకి లేవసాగాడు. అతడు అలా పైపైకి వెళుతూండగానే ముక్కు పొడవు కూడా తగ్గుతూ వచ్చి, అతడి శరీరం డేగ ముక్కును తాకే స్థితికి వచ్చింది. అతడి శరీరం తగలగానే డేగ బెదిరిపోయి వింతగా అరిచింది. డేగ ముక్కు పట్టు సడలగానే అక్కడి నుంచి జారిన కుర్రవాడు వేగంతోవచ్చి దభీమని కొలను లోకి పడిపోయాడు.

అంతేకాదు! మరుక్షణమే అతడు పొడవాటి ముక్కుగల చేపగా మారిపోయాడు!


కేవలం ఉత్సుకత కోసం డోలు వాయించడం ప్రమాదకరం అని డోలు ముసలివాడు చేసిన హెచ్చరికను పెడచెవిని పెట్టడంవల్లే కుర్రవాడికీ దుర్గతి పట్టింది! –(ఎం.డి)

చందమామ కబుర్లు

నూతన శివాలయం



వారణాసీలో ఇటీవల నిర్మించబడిన రుద్రేశ్వర మహాదేవ ఆలయం శివరాత్రి నుంచి భక్తుల సందర్శనానికి తెరువబడింది. ఈ శివాలయానికి ఒక విలక్షణమైన విశిష్టత ఉంది. ఒక ముస్లిం భక్తురాలు అందించిన విరాళంతో ఈ ఆలయ నిర్మాణం ప్రారంభం కావడమే అది. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆమె పేరు నూర్ ఫాతిమా. గణేష్‌పూర్ ప్రాంతంలో వెలయనున్న ఈ ఆలయ నిర్మాణానికి తాను కారణభూతురాలు కానున్నట్టు గత సంవత్సరం ఆమె ఒక కల కన్నది. మరునాడు తెల్లవారగానే, తాను పొదుపుచేసిన ధనం నుంచి కొంత మొత్తాన్ని తీసి ఆలయ నిర్మాణానికి ఓం ప్రథమంగా విరాళంగా ఇచ్చింది. ఆలయ నిర్మాణం ఆరంభమయ్యాక అందరి భక్తుల నుంచి, మతాధిపతుల నుంచి, ఆధ్యాత్మిక సంస్థల నుంచి విరివిగా విరాళాలు అందాయి. ముస్లింల నుంచీ, ముస్లిం సంస్థల నుంచీ ధనరూపంలోనూ, వస్తురూపంలోనూ విరాళాలు రావడం చెప్పుకోతగ్గ మరో విశేషం!



తిమ్మమ్మ మర్రిమాను

ఆంధ్ర రాష్ట్రం అనంతపురం జిల్లా గుడిబయలు గ్రామంలో 550 సంవత్సరాల నాటి బ్రహ్మాండమైన మర్రిమాను ఒకటి ఉంది. 1989వ సం.లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ఈ పురాతన వృక్ష సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పది లక్షల రూపాయలు కేటాయించడానికి నిర్ణయించింది. దాదాపు 1,200 ఊడలతో 2.1 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ బ్రహ్మాండవృక్షానికి గుడిబయలు గ్రామానికి చెందిన భక్తురాలు తిమ్మమ్మ పేరు పెట్టారు. నిస్వార్థమైన భక్తి ప్రపత్తులతో దేవుణ్ణి ప్రార్థించి తిమ్మమ్మ తన భర్త ప్రాణాలు కాపాడుకుందని చెబుతారు. ఈ తిమ్మమ్మ మర్రిమానును దర్శించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి స్త్రీలు విశేషంగా వస్తూ ఉంటారు.



ఇంటిమీద ప్రేమ

అరవై ఐదేళ్ళ వయస్సులో మల్లమాంబ, భర్త పోవడంతో ఒంటరిదై పోయింది. కొంతకాలం బంధువులు వస్తూ పోతూ, సందడి చేయడంతో దిగులు అనిపించలేదు. కాని క్రమంగా బంధువులు రావడం తగ్గిపోయింది. పట్నంలో వ్యాపారం చేసుకుంటున్న అల్లుడూ, కూతురూ కూడా రాకపోకలు తగ్గించారు. దానితో మల్లమాంబకు దిగులు పడడం అలవాటైంది.

ఒకరోజు మధ్యాహ్నం మల్లమాంబ ఇంటి పనులు పూర్తి చేసుకుని, భోజనం చేసి, పెరట్లో వున్న రేగుచెట్టు కింద నులకమంచం, దాని మీద బొంత వేసుకుని కునుకు తీస్తుండగా, ఒక నెమలి చెట్టు మీద వాలబోయి, మల్లమాంబ మీద పడింది. వెంటనే కళ్ళు తెరిచిన ఆవిడ, నెమలిని పరిశీలనగా చూసి, దాని కాలికి గాయమైందనీ, ఎవరో దాన్ని వేటాడడానికి ప్రయత్నించారనీ గ్రహించింది. నెమలిని ఇంట్లోకి తీసుకుపోయి, దాని గాయం మీద పసుపు పూసి కట్టు కడుతూండగా, బయటనుంచి పెద్దగా, "ఏమమ్మా ముసలమ్మా! ఇక్కడ చెట్టు మీద నెమలి వాలింది. నువ్వేమైనా చూశావా?" అంటూ ఒకడు కేకవేశాడు.

"లేదు, నాయనా! అయినా, ఊళ్ళో నెమళ్ళు లేవుకదా? నీకు నెమలి కనబడడం ఏమిటి?" అంటూ మల్లమాంబ ఆశ్చర్యం నటించింది. మారు పలక్కుండా వాడు వెళ్ళిపోయాడు. ఆ నాటినుంచీ మల్లమాంబ నెమలి కాలికి కట్టుకడుతూ, వేళకు ఆహారం పెడుతూ జాగ్రత్తగా చూడడంతో, అది క్రమంగా కోలుకుని, అప్పుడప్పుడూ పెరట్లో పురివిప్పి ఆడసాగింది.

ఈ సింగతి అనోటా ఈనోటా విన్న ఆ ప్రాంత జమీందారు, ఒకనాడు మల్లమాంబ ఇంటికి వచ్చి, "ఏం, మల్లమాంబా! ఇన్నాళ్ళుగా నాకు పెంపకానికి నెమలి దొరికింది కాదు. నీ దగ్గర మంచి పెంపుడు నెమలి

గుడిసేవ మురళీధర్



ఉన్నదని తెలిసింది. దాన్ని నాకి వ్వు. నీకు ఐదు బంగారు నాణేలు ఇస్తాను,'' అన్నాడు.

జవీుందారంతటి వాడు తన ఇంటికొచ్చాడని వుల్లవ్మూంబ ఏవీు తొణక్కుండా, ''భలే వాడివయ్యా, జమీందారూ! నువ్వనే ఆ నెమలికి నేను తల్లిని. అది లేకపోతే నేను ండలేను; నేలేకపోతే అది ండలేదు, నిజం!'' అన్నది నెమలి తల నిమురుతూ.

''అలాగా!'' అని అప్పటికి వెళ్ళిపోయిన జవీుందారు, నాలుగు వారాల తర్వాత వుళ్ళీ వచ్చి, ''చూడు, మల్లమ్మవ్వా! నువ్వెప్పుడైనా బైట ఊరు వెళ్ళవలసివస్తే, అప్పుడు నెమలి ఆలనాపాలనా చూసేదెవరు?'' అని అడిగాడు.

వుల్లవ్మూంబ ఒక్క ఁణం ఆలోచించి, ''ఆ వ్మూటా నిజవేు, జవీుందారు బాబూ! అందరిలాగే నాకూ ఏదైనా ఊరు వెళ్ళి రావాలని పిస్తుంది కాని, అయిన వాళ్ళ ఇళ్ళల్లో కూడా పెట్టవు ని పదిరోజులుండేందుకు ఎప్పన సొప్పదు. ఇక్కడ నెమలితో కాలక్షేపం బాగానే జరిగిపోతున్నది,'' అన్నది.

ఆ వ్మూటలతో జవీుందారుకు వ్ము సిలావిడ వీుద జాలికలిగి, ''నా వ్మూట విను! నిన్నూ, నీ నెమలినీ మా ఇంటికి తీసుకువెళతాను. అక్కడ నీకెలాంటి ఇబ్బందీ వుండదు. నీకు ఎన్ని రోజులు ండాలనిపిస్తే అన్ని రోజులు ండు,'' అన్నాడు.

జవీుందారు అలా అనగానే వుల్లవ్మూంబకు చాలా ఉత్సాహం కలిగింది. జవీుందారుతో వాళ్ళ ఊరుకు వెళ్ళి, వారి భవంతిని, అక్కడి వునుషుల్ని చూస్తూ కొంతకాలం హాయిగా గడపాలనుకున్నది. ఐతే, అదే సివుయంలో ఆవిడకు తన అందమైన రెల్లుగడ్డి ఇల్లూ, దాని చుట్టూ వుట్టి ప్రహారీ గోడ, ఊరి చివర రెండెకరాల పొలం, వుొత్తంగా తనున్న ఊరంతా ఒకసారి గుర్తుకు వచ్చి, దిగులు వేసింది.

అది గవునించిన జవీుందారు, ''వుల్లమ్మవ్వా! నువ్వేలాంటి సంకోచాలూ పెట్టుకోకు. వ్మూ ఇంటినీ, నెమలినీ చూసుకుంటూ పెద్ద దిక్కుగావుూరు వూని. ఇక్కడ నీ ఇంటిని జాగ్రత్తగా చూస్తుండవుని గ్రావ్మూధికారికి చెబుతాను. నీ పొలం నుంచి ధాన్యం, ఆదాయం ఏది కావాలంటే అది, నీకు తెచ్చిఇచ్చే ఏర్పాటు చేస్తాను,'' అన్నాడు.

''సింతోషవేు, బాబూ! కానీ....'' అంటూ ఆగింది వుల్లవ్మూంబ.

''ఏదో ఆలోచిస్తున్నావుూ వుొహవ్మూట పడకుండా చెప్పు,'' అన్నాడు జమీందారు.

"ఒకసంగతి, బాబూ! రోజూ మధ్యాహ్నం అన్నం తిని రేగుచెట్టు కింద నులక మంచం వేసుకుని పడుకుంటే, చెట్టు ఆకులు గలగల శబ్దం చేస్తూ నన్ను జోకొడుతుంటవి. ఈ ఇల్లొదిలితే, ఇక ఆ శబ్దం వినబడదు కదా!" అన్నది దీనంగా.

జమీందారు కొద్దిసేపు మౌనంగా ఆలోచించుకుని, "సరే, నువ్వెంతగానో ప్రేమించే ఇంటినీ, నెమలినీ వదిలి రావద్దు. నీ ఇంటి సిరిసిరాలు మరింత పచ్చదనంతో కలకలలాడడానికి, నేను తగిన ఏర్పాట్లు చేస్తాను. నెమలిని చూడాలనుకున్నప్పుడు, నేనే వచ్చి చూసి వెళతాను. నీ ఇంటి మీది ప్రేమ, నెమలి మీద దయ చాలా గొప్పవి!" అని చెప్పి వెళ్ళిపోయ్యాడు, అన్న మాట ప్రకారం ఇంటి సిరిసిరాలను సుందర వనంలా తీర్చిదిద్దాడు.

ఒక నెల గడిచింది. ఒక నాటి ఉదయం మల్లమాంబ పళ్ళెంలో అరముగ్గిన జామపండూ, గింజలూ వేసి నెమలి ముందు పెట్టి, ఇంట్లోకి వెళ్ళేందుకు నాలుగడుగులు వేసే సరికి, వెనకనుంచి, "అమ్మా! ఇక ఈ తిండి తినలేను. అన్నం, ఏదైనా కూరా పెట్టు!" అన్న మాటలు వినిపించినై.

మల్లమాంబ చప్పున వెనుదిరిగి చూసే సరికి, ఒక పదేళ్ళ కుర్రవాడు నవ్వుతూ కనిపించాడు. ఆమెకు ఆశ్చర్యంతో పాటు పట్టరాని కోపం వచ్చి, "ఒరే, నెమలెక్కడ? ఏం చేశావు? అది నా పెంపుడు బిడ్డ," అని చుట్టూ కలయ చూడ సాగింది.

ఈసారి కుర్రవాడు పెద్దగా నవ్వుతూ, "అమ్మా, ఆ పెంపుడు బిడ్డను నేనే! భూత



దయ గల ప్రేమమూర్తివైన నీ ఆదరంతో ముని శాపం నుంచి విముక్తి కలిగింది. ఇదుగో, ఆ రోజు నా గాయానికి కట్టు కట్టావే - అది మానిన మచ్చ!" అంటూ కాలిమీది మచ్చను మల్లమాంబకు చూపించాడు.

కాలి మీది మచ్చ, ముని శాపం అన్న మాటలు వింటూనే మల్లమాంబకు, కుర్రవాడు చెప్పేదాంట్లో నిజం వున్నట్టు తోచింది. ఆమె, వాణ్ణి దగ్గరకు తీసుకుంటూ, "ఏరా, నెమలి బాబూ! మునులు శాపాలివ్వగలరు, వరాలివ్వగలరని, చిన్నప్పుడు మా ముత్తవ్వ చెప్పగా విన్నాను. ఇంతకీ ఆ ముని నీకెందుకు శాపం ఇచ్చాడు?" అని అడిగింది.

"అదంతా పెద్ద కథ, అమ్మా! ఆకలిగా వుంది. నాలుగు మాటల్లో చెబుతాను. నా తల్లిదండ్రులెవరో నేనెరగను. ఊహ తెలిసినప్పటి నుంచీ రామభూపాలయ్యఅనే రైతు

ఇంట పెరిగాను. ఊళ్ళో మరి కొందరు కుర్రవాళ్ళతో కలిసి యజమాని పశువుల్ని దగ్గర్లో ఉన్న అడవి ప్రాంతాన మేపేవాడిని. అక్కడి చెట్ల మీద ఎన్నో రకాల పక్షులుండేవి. వాటిలో నెమళ్ళంటే నాకు చాలా ఇష్టం. ఒక దాన్ని పట్టుకుపోయి పెంచుకోవాలనుకుని ఉచ్చులూ అవీ వేసి ఎన్నో ప్రయత్నాలు చేశాను, ఒక్కటీ పట్టుబడలేదు. దానితో విసిగి వాటి మీద రాళ్ళు విసరసాగాను. అలా విసిరిన రాళ్ళల్లో ఒకటి, ఆ దారిన తపస్సు చేసుకుంటున్న ఒక మునికి తగిలింది. ఆయన కోపించి, నన్ను నెమలివై పొమ్మని శపించి - అన్ని జీవాలపట్లా దయాదరాలున్నవాళ్ళ సాయంతో, ఏ నాడో ఒకనాడు తిరిగి మనిషివి కాగలవని శాపవిముక్తి చెప్పాడు. అమ్మా, ఆ శాపవిముక్తి నీవల్ల కలిగింది!'' అన్నాడు కుర్రవాడు.

అంతా విని పరమానందం చెందిన పుల్లమాంబ, వాడికి అప్పటికప్పుడు భోజనం పెట్టి, ''ఒరే, నెమలిబాబూ! ఈ ప్రాంతాల్లో ఉన్న జమీందారుకు నెమళ్ళంటే చాలా ఇష్టం. ఆయన నిన్నే ఎత్తుకుపోయి పెంచుకోవాలనుకున్నాడు. ఆయన దయవల్లే మా ఇంటి చుట్టూ చక్కని చెట్టూ చేమా పెరుగుతున్నవి. ఆయనకేమైనా సాయం చేయగలవా?'' అని అడిగింది.

కుర్రవాడు కొద్దిసేపు ఆలోచించి, ''నేను కొంత కాలం నెమలిగా వాటి మధ్య తిరిగినవాణ్ణి. వాటిలో కొన్నిటిని మా ఇంటి చుట్టూ ఉన్న చెట్ల మీదికి వచ్చేలా చేయవచ్చు,'' అన్నాడు.

''అలాంటి ప్రయత్నం చెయ్యరా బాబూ! జమీందారు చాలా సంతోషిస్తాడు,'' అన్నది పుల్లమాంబ.

కుర్రవాడు ఇంటి పెరటిలోకి వెళ్ళి, నెమలిలా కేంకరించాడు. కొంతసేపటికి ఉత్తర దిశనుంచి రెండు నెమళ్ళు ఎగురుతూ వచ్చి, అక్కడి చెట్లపై వాలాయి. కొన్నాళ్ళకు పుల్లమాంబ ఇంటి ఆవరణం పచ్చటి చెట్టు చేమలతో పాటు పిట్టలూ, జంతువులతో జీవకళ తొణికిసలాడే ఉద్యానవనంలా తయారయింది.



పాఠకులకు కథల పోటీ

ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:



సిరిపురంలోని సాంబయ్య పరమ పిసినారి. ఎదుటివారిని పీడించి ఆనందించే నీచ స్వభావుడు. డబ్బు ఖర్చవుతుందని పెళ్ళి కూడా చేసుకోని సాంబయ్య, పెద్దలు సంపాదించిన ఇంట్లోనే కాలం గడిపేవాడు. కొన్నాళ్ళకు మంచంపట్టి, అకాలమరణం పాలై దయ్యమయ్యాడు. సాంబయ్య దయ్యాన్ని ఎవరూ చూడలేదు. అయితే, అర్ధరాత్రి సమయంలో అతడు నివసించిన ఇంటి నుంచి వింతశబ్దాలు వినిపించేవి.

ఇలా కొన్ని నెలలు గడిచాక, నిరుపేద రామయ్య ఆ ఇంట్లోకి చేరాడు. సాంబయ్య దయ్యానికి కోపం వచ్చింది. రామయ్యను ఎలాగైనా తన ఇంట్లోంచి వెడలగొట్టాలని నిర్ణయించింది. రాత్రుల్లో ఇంటి మీద రాళ్ళు పడేవి. రామయ్య అడుగు బయట పెడితే అతడి మీద రాళ్ళు పడేవి. అయినా, రామయ్య ఆ ఇంటిని వదిలిపెట్టలేదు. కొన్నాళ్ళకు దయ్యం విసిగిపోయి, తానంతట వేధించడం మానేస్తుందన్న ఆశతో ఓర్పు వహించసాగాడు. అయితే సాంబయ్య దయ్యం అంత సులభంగా వదిలిపెట్టే ఘటం కాదు గనక, రామయ్య మీద దాడి కొనసాగిస్తూనే వచ్చింది. రామయ్య ఆఖరికి, సాంబయ్య దయ్యం పిసినారి నీచస్వభావాన్నే తనకు అనుకూలంగా మార్చుకునే ఉపాయం ఒకటి ఆలోచించి, దానిని ఆచరణలో పెట్టడానికి నిర్ణయించాడు.

100-150 పదాలకు మించకుండా ముగింపురాసి, మంచిపేరు పెట్టి మాకు పంపండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: డిసెంబర్ 31, 2005

పేరు ________________________ వయసు _______ పుట్టిన తేదీ __________

పాఠశాల ______________________________ తరగతి _______________

ఇంటి చిరునామా ____

____

______________________________________ పిన్‌కోడ్ _____________

తల్లి/తండ్రి సంతకం — విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097

గుజరాత్ జానపద కథ

మంచికి మంచి, చెడుకు చెడు!

ఆహ్వా అనే గ్రామంలో నిరుపేద బ్రాహ్మడొకడు ఉండేవాడు. అతడు చదువుకోలేదు. ఎంత ప్రయత్నించినా ఎక్కడా చేయడానికి తగిన పని దొరకలేదు. అందువల్ల చేసేదిలేక రోజూ ఇంటింటికీ వెళ్ళి బిచ్చమెత్తగా వచ్చిన బియ్యాన్ని, పిండిని భార్యకిచ్చేవాడు. ఆమె వండిపెడితే, భార్యాభర్తలూ, నలుగురు పిల్లలూ తలా కొంచెం తినేవారు. ఒక్కొక్కసారి బిచ్చమెత్తింది, పిల్లలకు మాత్రమే సరిపోయేది. అలాంటప్పుడు ఆలూమగలు ఆకలితోనే పడుకునేవారు. బిచ్చమెత్తిన దానితో కుటుంబమంతా ఎప్పుడు గాని కడుపునిండా తిన్న పాపాన పోలేదు. ఆ సంగతి తెలిసినా, మరో మార్గం కనిపించక బ్రాహ్మడు బాధపడుతూ అలాగే కాలం గడపసాగాడు.



ఆ దుస్థితి తట్టుకోలేక అతని భార్య, "నువ్వు తెచ్చేది ఒక్కపూట గడవడానికి కూడా చాలడం లేదు. కుటుంబ పోషణకు నువ్వేదైనా మరొక మార్గం ఆలోచించక తప్పదు," అన్నది.

"ఆ సంగతి నాకూ తెలుసు లక్ష్మీ. మరో మార్గం కనిపించడం లేదు. నన్నేం చెయ్యమంటావో నువ్వే చెప్పు," అన్నాడు బ్రాహ్మడు నిస్పృహతో తలపట్టుకుంటూ.

లక్ష్మి కొంచెంసేపు ఆలోచించింది. "మన రాజుగారు దయా స్వభావుడని విన్నాను. నువ్వు వెళ్ళి ఆయన్ను దర్శిస్తే, సాయపడగలడనుకుంటాను," అన్నది.

"సరే అలాగే వెళతాను. ఆయన నాకేదైనా దానంగా ఇచ్చినప్పుడు, ఆశీర్వదించడం ఎలాగో నాకు తెలియదే!" అన్నాడు బ్రాహ్మడు అనుమానంగా. "అదేం పెద్ద సమస్య కాదు. ఆ సమయంలో నీ మనసులో తోచింది చెప్పు చాలు," అన్నది లక్ష్మి ఎంతో నమ్మకంతో.

మరునాడు తెల్లవారగానే బ్రాహ్మడు రాజదర్శనానికి బయలుదేరాడు. రాజభవంతి వద్దకు చేరగానే భటులు అతన్ని రాజు దగ్గరికి తీసుకువెళ్ళారు. అతడు రాజుకు తన దయనీయమైన పరిస్థితిని గురించి విన్నవించాడు. అంతా విన్న రాజు, "నీకేంకావాలో చెప్పు," అన్నాడు.

"మహాప్రభూ, ఆ సంగతి నా కన్నా తమకే బాగా తెలుసు. నేనొక నిరుపేద బ్రాహ్మణ్ణి.

అంత మాత్రమే చెప్పగలను,'' అంటూ వినయంగా తలవంచుకున్న బ్రాహ్మడు ఆ తరవాత కొంతసేపటికి తలపైకెత్తి, ''మంచి ఎప్పుడూ మంచే. చెడు ఎల్లప్పుడూ చెడుగానే ఉంటుంది!'' అన్నాడు చేయి పైకెత్తి.

రాజు మందహాసం చేసి, ఒక చీటీ తీసి అందులో ఏదో రాసి బ్రాహ్మడికిచ్చి, ''దీనిని తీసుకెళ్ళి కోశాధికారికి చూపించు,'' అన్నాడు.

బ్రాహ్మడు దానిని తీసుకుని కోశాధికారి దగ్గరికి వెళ్ళాడు. కోశాధికారి బ్రాహ్మడిచ్చిన చీటీ తీసి చదివి అతనికొక వెండికాసు ఇచ్చాడు.

బ్రాహ్మడు ఆ వెండికాసును తీసుకెళ్ళి భార్యకిచ్చాడు. ఆమె దాంతో కావలసిన వాటిని కొనుక్కుని రావడంతో ఆ రాత్రి కుటుంబంలోని వారందరూ తృప్తిగా కడుపునిండా తిన్నారు.

మరునాడు కూడా బ్రాహ్మడు రాజదర్శనానికి వెళ్ళాడు. రాజు చీటీలో ఏదో రాసి ఇచ్చాడు. దానినతడు కోశాధికారికి చూపగానే అతడు మరో వెండికాసు ఇచ్చాడు. ఇలాగే మూడు నాలుగు రోజులు గడిచాయి.

దానిని చూసిన కాపిలాభటుడికి బ్రాహ్మడు ఎందుకిలా రోజు తప్పకుండా వస్తున్నాడో తెలుసుకోవాలన్న ఉత్సుకత కలిగింది.

ఐదో రోజు భటుడు బ్రాహ్మడి వెనగ్గా అతన్ని అనుసరించి వెళ్ళాడు. బ్రాహ్మడు నాణెం పుచ్చుకుని నగర పొలిమేరను దాటి, తన గ్రామం దారి పడుతూండగా, వెనక నుంచి భటుడు అతని భుజం తట్టాడు.

బ్రాహ్మడు వెనక్కు తిరిగి చూడగానే, ''అయ్యా, తమరు రోజు తప్పకుండా వస్తున్నారు. రాజదర్శనం చేసుకుని చీటీ తీసుకుని



వెళ్ళి కోశాధికారి నుంచి కాసు పుచ్చుకుని వెళుతున్నారు. మరి మిమ్మల్ని రాజదర్శనానికి ఉచితంగా అనుమతిస్తున్న నన్ను అసలు పట్టించుకోవడం లేదు. నాకివ్వవలసిన.....'' అంటూ భటుడు మాటను పూర్తిచేయక ముందే బ్రాహ్మడు వెనక్కు తిరిగి, తన గ్రామం కేసి వేగంగా వెళ్ళిపోయాడు.

మరునాడు బ్రాహ్మడు యథా ప్రకారం రాజును చూడడానికి వచ్చాడు. అతడు కోశాధికారి కార్యాలయం నుంచి వెలుపలికి రాగానే, ''అయ్యా, కాస్త ఆగు!'' అంటూ అక్కడికి వచ్చాడు కాపిలాభటుడు. ఆగి ఏమిటి అన్నట్టు చూశాడు బ్రాహ్మడు. ''నీకో సంగతి చెప్పాలి. రాజుగారు నీపై ఆగ్రహంతో ఉన్నారు,'' అన్నాడు భటుడు.



బ్రాహ్మణుడు కొంతసేపు అయోమయంగా ఊరుకుని ఆ తరవాత, "రాజుగారికి నా మీద కోపం కలిగేలా నేనేలాంటి తప్పూ చేయలేదే! నా మీద ఆయనకెందుకు కోపం?" అన్నాడు.

భటుడు అతన్ని సమీపించి అటూ ఇటూ ఒకసారి చూసి, "నేను రాత్రి అలసిపోయిన రాజుగారి పాదాలు ఒత్తుతూ ఉండగా, 'నా దగ్గరికి వచ్చి వెళుతూన్న బ్రాహ్మణ్ణి చూశావు కదా? అతడు దీవించేప్పుడు అతని నోటి నుంచి దుర్వాసన వెలువడుతుంది!' అన్నారు. అయినా, రాజుగారితో నిన్ను దగ్గరికి రానీయొద్దు అని చెప్పడానికి నేనెంతవాణ్ణి!" అన్నాడు గుసగుస లాడుతున్నట్టు మెల్లగా.

"అమ్మమ్మో, నువ్వెలా చెప్పగలవు? అయినా ఆ సంగతి చెప్పినందుకు చాలా కృతజ్ఞుణ్ణి. ఇకపై జాగ్రత్త వహిస్తాను. రేపు రాజుగారిని దీవించడానికి ఆయన్ను సమీపించేప్పుడు నోటికి అడ్డంగా కండువా చుట్టుకుంటాను," అంటూ బ్రాహ్మడు వెళ్ళిపోయాడు.

మరునాడు బ్రాహ్మడు రాజదర్శనానికి వెళ్ళినప్పుడు నోటికీ, ముక్కుకూ అడ్డంగా కండువాను చుట్టుకుని వెళ్ళాడు.

అదృష్టవశాత్తు రాజు దాన్ని గురించి ఆరా తీయకుండా ఎప్పటిలాగే చీటీ ఇచ్చి పంపేశాడు. భటుడు తనను ఆరోజు వెంబడించక పోవడం కూడా బ్రాహ్మడికి వింతగా కనిపించలేదు.

ఆనాటి రాత్రి రాజుగారి కాళ్ళు ఒత్తుతూ భటుడు, "రోజూ ఉదయం తమ దర్శనానికి వచ్చే బ్రాహ్మడు మహా పొగరుబోతు ప్రభూ," అన్నాడు యథాలాపంగా.

అంతవరకు పడుకున్న రాజు లేచి కూర్చుంటూ, "ఎందుకలా చెబుతున్నావు. ఎంతో వినయం చూపిస్తూ, భగవద్భక్తిగల మంచి స్వభావిలా కనిపిస్తాడే. రోజూ నన్ను దీవిస్తాడు కూడా," అన్నాడు.

"అతడు ఈ రోజు నోటికి అడ్డంగా కండువా చుట్టుకుని రావడం తమరు చూశారు కదా?" అని అడిగాడు భటుడు తలెత్తకుండా రాజుగారి పాదాలు ఒత్తుతూ.

''చూశావు. బహుశా వీన్ను నొప్పిలాంటిదేదో ఉంటుంది,'' అన్నాడు రాజు దాన్నంతగా పట్టించుకోకుండా.

''కాదు ప్రభూ. ఎందుకలా చుట్టుకున్నావని నేనడిగితే అతడేం చెప్పాడో తెలుసా? అతడు దీవించడానికి మిమ్మల్ని సమీపించేప్పుడు, మీ చెవినుంచి వెలువడే దుర్వాసనను భరించలేకే అలా చుట్టుకున్నానని చెప్పాడు ప్రభూ!'' అన్నాడు భటుడు.

రాజు ఆ తరవాత మరేం మాట్లాడలేదు. గాఢంగా నిట్టూర్చి పిదుకున్నాడు. బ్రాహ్మడు రోజూ తనను దీవిస్తూ చెప్పే, ''మంచి ఎప్పుడూ మంచే. చెడు ఎల్లప్పుడూ చెడుగానే ఉంటుంది,'' అనే మాట ఆయన మనసులో కదలాడసాగింది.

మరునాడు బ్రాహ్మడు నోటికి అడ్డంగా ఎలాంటి కట్టూ లేకుండా రాజభవనానికి వచ్చాడు. అతడు అక్కడి నుంచి తిరిగి వెళుతూండగా, భటుడు అడ్డుపడి, ''నాకు ఇవ్వాల్సిన ఈనాము ఇవ్వకుండా నువ్వు తప్పించుకోలేవు'' అన్నాడు.

''నన్ను క్షమించు, ఆ సంగతే మరిచిపోయాను!'' అంటూ బ్రాహ్మడు కొంతసేపుఆగి, ''ఈ రోజు వెండికాసును నేను వదులుకుంటాను. నువ్వు ఈ చీటీని పట్టుకెళ్ళి కోశాధికారి నుంచి నాతరపున వెండికాసును పుచ్చుకో,'' అని చీటీని భటుడికిచ్చి బ్రాహ్మడు గబగబా వెళ్ళిపోయాడు.

భటుడు ఉత్సాహంగా వెళ్ళి, చీటీని కోశాధికారికి చూపాడు. దాన్ని చదివిన కోశాధికారి భటుణ్ణి కాస్సేపుఆగమన్నాడు. అంతలో రాజభవనంలోని ఇద్దరు అంగరక్షకులను వెంటబెట్టుకుని ప్రరకుడొకడు అక్కడికి వచ్చాడు. వాళ్ళు భటుణ్ణి పెడరెక్కలు విరిచిపట్టుకోగా, ప్రరకుడు వాడి ముక్కూ, చెవులూ కోసేశాడు.

నెత్తురోడుతూ, భటుడు కోశాధికారి మీద ఫిర్యాదు చేయడానికి రాజభవనానికి పరిగెత్తాడు.

''బ్రాహ్మడికిచ్చిన చీటీ నీ చేతికెలా వచ్చింది?'' అని అడిగాడు రాజు కటువుగా.

''ప్రభూ, నేను ఈనాము అడిగాను. దానికి బదులు అతడు ఆ చీటీ ఇచ్చాడు,'' అన్నాడు భటుడు.

''పేద బ్రాహ్మడితో నువ్వు లేనిపోని అబద్ధాలు చెప్పావు. అందుకు తగిన శిక్ష అనుభవించక తప్పదు కదా!'' అన్నాడు రాజు.





చివరి హోలీ



గుజరాతలోని డోంకేడీ ప్రాంత గిరిజను లు తవు స్విస్థిలంలో ఈయే డు చివరిసారిగా హోలీ జరు పుకున్నారు . వు రు నాడే ఆ ప్రాంతం నర్మదా నదిలో లీనమై పొర్తు ంది.

ఈ సింప్రిదాయ ఉత్సవం జరగ డానికి ఒక్కరోజు వు ందు నదీ జలాలు వింతగా లోపలికి నుంచిం చు కు పొయ్యా రు . వు ధ్యప్రిదేశ జాంబు వా జిల్లా జల్సింధిలో హోలీ జరు పుకుని అప్పుడే తిరిగి వచ్చిన గిరిజను లు ఆ వింత ద శ్యం చూ సీ వు రిసీపొయ్యా రు .

నర్మదా డ్యామ్ ఎత్తును పెంచడాన్ని వ్యతిరేకిస్తూ, నిర్వాసితులైన గిరిజనుల సరైన పున రావాసిం కోసిం జరు గు తూ న్న ఉద్యవూనికి నాయ కత్వం వహిస్తున్న వే ధా పిట్కర్ కూడా వాళ్ళ వెంట వచ్చారు .

హోలీకి ముందురోజు రాత్రి వాళ్ళు అరపై డప్పులను మోగిస్తూ ఆనందంగా నాట్యం చేశారు. తెల్లవారాక హోలీ అగ్నిరగిలించి తమ దేవుడైన మాంటోకు హోమం చేశారు.

ఒకప్పుడు ఆ ప్రాంతంలో 52 తెగల గిరిజను లు ఉండేవారు . ఈయే డాది జరిగిన వేడు కలకు వు హారాష్ట్ర, వు ధ్య ప్రిదేశ ను ంచి కూడా గిరిజను లు వచ్చారు . డోంకేడీ గిరిజను లు పరిసరాలలోని ఎత్తయిన కొండ ప్రాంతాలను చేరుకోగానే, తమ ప్రాంతాన్ని నర్మదా నది మెల్ల మెల్లగా కబళించడం కళ్ళారా చూశారు!

వేటకుక్క

నాగరాజు అనే ఒక సిన్నకార్ర రైతు , తండ్రి, తాతల ద్వారా తనకు సింక్రవి ంచిన నాలు గెకరాల పొలం అమ్మి, దూరంగా ఒక అడవి పక్కన పదెకరాల బీడు భూమి కొన్నాడు. వ్యవసాయ వ త్తిలో బాగా ఆరితేరినవాడ్ర గనక, అతడ్ర ఆ బీడ్ర భూ వి ఎలాంటి పింటలకు అనుకూలమో బాగా పిరీ ంచి, ఎనివు ది ఎకరాలు వరిసాగ్ర కూ,వి గతాది పిళ్ళతోటకూ కేటాయి ంచాడ్ర .


ఆ తర్వాత నాగరాజు పిదివు ంది కూలీలను పేట్చుకుని, వాళ్ళతో పాటు తనూ ఒళ్ళొంచి పనిచేస్తూ, నాలుగైదు సంవత్సరాల్లో, ఆ చుట్టుపక్కల గల భూస్వాముల్లో తనూ ఒకడని పీంచు కున్నాడ్ర .

ఇప్పుడు నాగరాజుకు ఒక కొత్త సమస్య ఎదురైంది. ఆనాటి వరకూ, అక్కడున్న బీడు భూ వి కేసీ తలెత్తి చూ డని అడవిలోని లేళ్ళ్యా, అడవి పింధు ల్యా , నక్కల్లాంటివి–ఇప్పొడ్ర రాత్రి ఆ పోలం వీ దికి వచ్చి పింటలకు నష్టిం కలిగించసాగాయి .

ఇప్పిడేం చేయ్య డవూ అని నాగరాజు ఆలోచిస్తిన్నంతలో, సింతలో అతడికి తటస్థిపిడిన ధూ ర గ్రావు ం భూ స్వావి అతడి సివు స్య విని, ''నీది చాలా చిన్న సివు స్య. ఒక వేటకుక్కను కొని రాత్రివేళ పోలంలో వధు లు , చాలు . దాని భయ్య ంకర రూ పానికీ, భీతిగొల్పే అర్ర పై విని, అడవిజంతు మూలు నీ పోలంకేసీతలెత్తయి నా చూ డమ్హా'' అన్నాడ్ర .

ఈ సిలహాకు చాలా సింతోషించిన నాగరాజు, ఇంటికి వస్తూనే ధు క్కన్న అనే తన పాలికాషినొ పీలిచి సింగతి చెప్పి, ''ఇదిగో, ఇరవై రూ పాయి లిస్తున్నా. సింతకు వెళ్ళి వు ంచి వేటకుక్కను కొను క్కురా!'' అన్నాడ్ర . ధు క్కన్న డబ్బు తీసు కుని కాసిపిాఆలోచించి, ''అయ్యా! ఇరవై రూపాయిలకు వేటకుక్క దొరకదు. మరొక ఇరవై ఇవ్వండి,'' అన్నాడు.

నాగరాజు సరేనంటూ మరొక ఇరవై రూపాయలు ఇచ్చాడు. దుక్కన్న డబ్బు తీసుకుని వెళ్ళబోతూ, ''అయ్యా! వేటకుక్క ఎలా వుంటుంది?'' అని నాగరాజును అడిగాడు.





ధర్మాచరణ

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో బోధిసత్త్వుడు ఇంద్రప్రస్థ నగరంలో ధనంజయుడనే కురు రాజుగా జన్మించాడు. ఆయన పరిపాలనలో అతివృష్టి, అనావృష్టి, మొదలైన పీడలేవీ లేకుండా ప్రజలు సుఖపడుతూ వచ్చారు. ధర్మాన్ని పాటించటంలోనూ, దాన ధర్మాలు చేయటంలోనూ, ధనంజయుడికి సాటి ఎవరూ లేరన్న ఖ్యాతి జంబూ ద్వీపమంతటా పాకింది.

అదే కాలంలోనే కళింగదేశానికి రాజధాని అయిన దంతపురమనే నగరాన్ని కాళింగుడనే పేరు గల రాజు పరిపాలిస్తూండేవాడు. ఆ రాజ్యంలో ఒక ఏడు వానలు కురవక కరువేర్పడింది. ప్రజలు తిండికి లేక అల్లాడారు.

ఈ పరిస్థితి చూసి కాళింగుడు తన మంత్రులతో ఆలోచన జరిపాడు. "ఈ ఏడు మన దేశంలో ఇంత క్షామం ఏర్పడటానికేమిటి కారణం? ఈ పీడ తొలగించడానికి మనం చేయవలసిన పని ఏమిటి?" అన్నాడు రాజు.

"మహారాజా! ధర్మానికి హాని జరిగినప్పుడే ఇలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయి. ఇంద్రప్రస్థం ఏలే ధనంజయుడు తన ధర్మాన్ని ఎంతో శ్రద్ధగా పాటిస్తాడు. అందుచేతనే ఆ దేశం కరువు కాటకాలు ఎరగకుండా సుభిక్షంగా ఉంది," అన్నారు మంత్రులు.

"అలా అయితే, మీరు ఇంద్రప్రస్థం వెళ్ళి, ఆ ధనంజయ రాజు దర్శనం చేసుకుని, బంగారు రేకుల మీద ధర్మాలన్నీ రాయించుకు రండి. వాటిని మనం కూడా అమలు చేసి అరిష్టాలు లేకుండా చేసుకుందాం!" అన్నాడు కాళింగుడు.

ఆ ప్రకారమే కళింగ మంత్రులు కొన్ని బంగారు రేకులు తీసుకుని ఇంద్రప్రస్థానికి ప్రయాణమై వెళ్ళి, ధనంజయుడి దర్శనం చేసుకుని, ఆయనతో ఈ విధంగా అన్నారు:


"మహారాజా, మేము కళింగ దేశం నుంచి వస్తున్నాము. మా దేశప్రజలు భయంకరమైన క్షామంతో బాధపడుతున్నారు. మీరు ధర్మస్వరూ

పిఖు గా ఉండి, ధర్మం తప్పకుండా ప్రజలను పరిపాలిస్తుండటం చేత, వీ ప్రజలు ఈతి బాధలెరగక, సుఖంగా ఉంటున్నారు. వూ రాజు పాటించవలసిన ధర్మాలేవో వీరు ఈ బంగారు పత్రాలపై లిఖించి ఇచ్చినట్టయితే, వూ రాజు గారు వాటిని అవలు జరిపి, ప్రజలను వెడించే కరు మను పొగొట్టగలరు గదా!''

ధనంజయుడు దరహాసం చేసి ఇలా అన్నాడు : ''వుహావుంత్రులారా, వుం చండి! నేను ఈ పత్రాలపై ధర్మాన్ని లిఖించడానికి తగినవాణ్ణి కాను. ఎందుచేతనంటే ఒకప్పుడు నా వల్లనే అధర్మం జరిగింది. వూ దేశంలో వుూడేళ్ళకొకసారి కార్తికోత్సవం జరుగుతుంది. అప్పుడు రాజు ఒక చెరువు గట్టున యజ్ఞం చేసి, నాలుగు దిక్కులా నాలుగు బాణాలు వదలాలి. ఒకసారి నేను వదిలిన బాణాలలో వుూడు దొరికాయి, కాని నాలుగవది చెరువులో పడిపోయింది. అది చెరువులో పడినప్పుడు దాని విసురుకు చేపలూ, కప్పపిల్లలూ చచ్చిపోయి ఉంటాయి. ఆ విధంగా నేను ధర్మం తప్పాను. వురి వూ రాజ్యంలో అరిష్టాలు లేమంటే దానికి కారకులు పరిపాలక వర్గంలో ఇంకెవరైనా అయివుండవచ్చు. విచారించి చూడండి.''

ఈ వూటలు విని వుంత్రులు ఆశ్చర్యపడ్డారు. వారు రాజవూత అయిన వూయాదేవి వద్దకు వెళ్ళి, ''తమరైనా మాకు ధర్మాలు రాసి పెట్టండి!'' అని కోరారు.

''అయ్యో, నాయనా! నేనూ ధర్మం తప్పినదాన్నే. ఒకసారి నా పెద్ద కువూరుడు నాకు సువర్ణహారమొకటి కానుక ఇచ్చాడు. నా పెద్ద



కోడలు ఐశ్వర్యవంతురాలనే ఉద్దేశంతో నేనా హారాన్ని చిన్న కోడలికిచ్చాను. కాని తరవాత నాలో కలిగిన భేదబుద్ధి నా కర్థమై బాధ కలిగింది. అందుచేత ఒకరికి ధర్మాలు రాసి ఇచ్చే అర్హత నాకు లేదు,'' అన్నది రాజవూత.

కళింగ వుంత్రులు రాజభ్రాత అయిన నందుడి వద్దకు వెళ్ళారు. అతను తాను కూడా ఒకసారి ధర్మం తప్పినట్లు చెప్పాడు.

''నేను ప్రతి సాయంకాలవూ రాజాంతఃపురానికి రథంలో వెళతాను. ఒక్కో రాత్రి అక్కడే మూడిపోతాను కూడా. నేను కొరడా రథంలో వుంచి వెళితే, రాత్రికి ఉండనన్న వూట. అప్పుడు సారథి నా కోసం వేచి ఉంటాడు. కొరడా తీసుకుని వెళ్ళానంటే సారథి రథం తోలుకుపోయి, వుర్నాడు ఉదయం తిరిగి తెస్తాడు. ఒక రోజు కొరడా రథంలోనే వదిలి రాజాంతఃపురం ప్రవేశిం

చాను, తిరిగి వద్దామనే నా ఉద్దేశం. అయితే ఇంతలో వాన ప్రారంభమయింది. రాజుగారైన మా అన్నగారు నన్ను వెళ్ళ నివ్వలేదు. ఆ రాత్రి అక్కడే మూడి పోయాను. వానకు తడుస్తూ, నా సారథి కూడా రథంలోనే ఉండి పోయాడు. అతన్ని ఆ విధంగా ఇబ్బంది పెట్టి నేను ధర్మాన్ని తప్పాను," అన్నాడతను.


కనీసం రాజపురోహితుడైనా తమ కోరిక నెరవేర్చుతాడని కళింగ మంత్రులు ఆయన వద్దకు వెళ్ళారు. కాని ఆయన కూడా ధర్మం తప్పినట్టు చెపుతూ, ఇలా అన్నాడు:

"ఒక రోజు నేను రాజభవనానికి పోతుంటే దారిలో ఒక రథం కనిపించింది. దానికి బంగారు తొడుగు ఉన్నది. అది చూడగానే నాకు లోభం కలిగి, రాజుగారు దాన్ని నాకు దానం చేస్తే బాగుండుననిపించింది. నేను తీరా వెళ్ళేసరికి రాజుగారు, 'ఈ రథం మీరు తీసుకోండి,' అన్నాడు. వెంటనే నా లోభం జ్ఞప్తికి వచ్చి, పశ్చాత్తాపం కలిగి రథాన్ని వద్దన్నాను. నేను మీకు ధర్మాలు రాసి పెట్టగలవాణ్ణి కాను!"

కళింగ మంత్రులకేమీ పాలు పోలేదు. వారు చివరి ఆశ మంత్రిమీద పెట్టుకుని ఆయన వద్దకు వెళ్ళారు. కాని ఆయన కూడా వారికి ఆశాభంగం కలిగించాడు.

"ఒకనాడు నేను ఒక రైతు తాలూకు పొలం కొలతలు వేయబోయాను. కొలత ప్రకారం కర్ర పాతవలసిన చోట చిన్న బిలం ఉన్నది. అందులో ఏ ప్రాణి అయినా మూడ వచ్చునని అనుమానం వేసింది. కాని కర్ర కొంచెం ఇవతల పాతితే రైతుకు నష్టం, అవతలికి పాతితే రాజుకు నష్టం. అందుచేత ఆ బిలంలోనే కర్ర పాతమని ఆజ్ఞాపించాను. అదే సమయానికి ఎండ్రకాయ ఒకటి బిలంలో నుంచి బయటికి వస్తూ కర్రపోటుకు చచ్చి పోయింది. అందుచేత నేను కూడా ధర్మం తప్పినవాణ్ణే. కనక, నా ఎక్కువ ఏమీ లేదు."

కళింగ మంత్రులకు ఒక ఆలోచన తట్టింది. వారు తాము విన్న కథలన్నీ బంగారు రేకులపై రాసి, వాటిని తీసుకుపోయి తమ రాజుకు వినిపించారు. ధర్మం పట్ల శ్రద్ధగా ఉండటమే ఉత్తమ ధర్మమని కాళింగరాజు తెలుసుకుని, ఆత్మవిమర్శనతో పరిపాలన సాగించాడు. వెంటనే వానలు కురిసి క్షామం తొలగిపోయింది. కళింగ ప్రజలు సుఖంగా జీవించారు.





మంత్రగాడి జీవితం!

హరిపురం చిన్న పల్లెటూరు. అక్కడ వ్యవసాయం చేసేవారూ, కులవృత్తుల్లో నిపుణులూ ఉన్నారు. అయితే ప్రజలకు అవసరమైనవి పట్నంలో మాత్రమే లభిస్తాయి. అందుకని ప్రతివారికీ ఇంచుమించు పట్నం వెళ్ళే పని ఉండేది.


హరిపురంలో తయారయ్యే అనేక వస్తువులకు పట్నంలో మంచి గిరాకీ ఉన్నది. అలాంటి హరిపురంలో సోమన్న ఒక్కడే పేదవాడని చెప్పవచ్చు. అతడికి పొలమూ లేదు; కులవృత్తీ రాదు. నాలుగిళ్ళు తిరిగి తోటపని చేస్తాడు. భార్య సీతమ్మ రకరకాల తినుబండారాలు చేసి ఊరంతా తిరిగి అమ్ముతుంది. పన్నెండేళ్ళ కూతురు రమ ఇంట్లో ఉండి వంట చేస్తూ, ఆరేళ్ళ తమ్ముడు గణపతి ఆలనా పాలనా చూస్తుంది.

ఇలా ఉండగా, ఆనందుడనే యోగి శిష్యగణంతో, ఆ ఊరికి వచ్చాడు. ఆయన మంచి వక్త. ఆయన చెప్పేది వినడానికి ఊరివారందరూ ఎగబడ్డారు. ఆనందుడు తన ఉపన్యాసంలో, ''ఆరోగ్యం, సంతృప్తి మనిషికి సుఖసంతోషాలనిస్తాయి. ఎవరి పనులు వారు చేసుకుంటూ, ఇంట్లో పండిన పదార్థాలు మాత్రమే భుజిస్తూ ఉంటే ఆరోగ్యం చక్కగా వుంటుంది,'' అని చెప్పాడు.

ఈ మాటలు ఊరివాళ్ళకు బాగా నచ్చాయి. అప్పట్నించీ ఎవరింటి తోటపని వారు చేసుకుంటున్నారు. ఎవరికి కావలసింది వారు ఇంట్లోనే వండుకుని తింటున్నారు. సోమన్నకూ, సీతమ్మకూ ఆదాయం పోయి పస్తులుండే పరిస్థితి ఏర్పడింది.

ఇదంతా ఆనందుడివల్లే జరిగిందని గ్రహించిన సోమన్న, ఆయన్ను కలుసుకుని తన గోడు చెప్పుకున్నాడు. ఆయన అతడి వంక అదోలా చూసి, ''ఈ ఊళ్ళో నా మాటలు విని ఎందరో బాగుపడ్డారు. నీకొక్కడికే చెడు జరిగింది. తప్పు నీదంటావా, నాదంటావా?'' అని అడిగాడు.

''వసుంధర''



''స్వామీ ! ఇది తప్పొప్పుల గురించి ఆలోచించే సమయం కాదు . నేనూ , నా భార్యా బిడ్డలూ ఆకలితో మలమల మాడిపోతున్నాం. అందుకు కారణం మీ రేకాబట్టి, మా అందరి ఆకలీ తీరే ఉపాయం మీ రే చెప్పాలి,'' అన్నాడు సోమన్న దీనంగా.

''చూడు , సోమన్నా! ప్రజల అవసరాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు.ఇంతకాలం నీవు ఆలోచించకుండా బ్రతికేశావు.ఆలోచించి చూడు ; జీవనోపాధికి కొత్త మార్గాలు కనబడతాయి ,'' అన్నాడు ఆనందుడు .

దానికి సోమన్న అసహనంగా, ''కడుపు నిండిన మీలాంటివారు ఇలాంటి కబుర్లే చెబుతారు . వీటివల్ల మా కడుపు మంట చల్లారదు ,'' అన్నాడు .

ఆనందుడు నవ్వి, ''ఒకప్పుడు నేనూ కాయ కష్టంచేసి పొట్టపోషించుకునే వాణ్ణి. క్రమంగా పనులు దొరకడం మానేశాయి . నేను సాధువుల్లో కలిసి పోయాను . ప్రజలకు ఎలాంటి కబుర్లు ఇష్టమో అవి చెప్పి కడుపు నింపుకుంటున్నాను . నాకులాగే నువ్వు మారాలి,'' అన్నాడు .

సోమన్న వెంటనే తనూ యోగికి శిష్యుడుగా చేరిపోతానన్నాడు . ఆనందుడు అంగీకరించక, ''పిడికెడు బియ్యానికే ఒకే మంత్రం పనికిరాదు . నీకు సంసార బాధ్యతలున్నాయి . నీకు తగిన బ్రతుకుతెరువు మార్చుకో,'' అన్నాడు .

''ఈలోగా నేనూ , నా భార్యా బిడ్డలూ ఆకలితో మాడిచస్తాం,'' అన్నాడు సోమన్న దిగులుగా.

అందుకు ఆనందుడు , ''అలా గాభరా పడకు! నేను ఈరోజే ఈ ఊరు విడిచిపెడుతున్నాను . ఐతే, నా శిష్యుల్లో టోకరుడనేవాణ్ణి, నీకు పరిచయం చేస్తాను . అతడికి మంత్రవిద్యలు తెలుసు . నీకు ఏదో ఒక బతుకుతెరువు దొరికేదాకా, మీ అందరికీ ఆకలి బాధ లేకుండా సాయపడతాడు ,'' అన్నాడు .

సోమన్న సరేననగానే ఆనందుడు , టోకరుణ్ణి పిలిచాడు . టోకరుడు ఏడడుగుల పొడవూ అంతకు తగ్గ లావూ ఉన్నాడు . జుట్టు జడలు కట్టి ఉన్నది. ఎర్రటి కళ్ళు, కిందకు వాలిన పొడవాటి మీసాలు , జేబురు గడ్డం, భుజాన్నుంచి పాదాలదాకా అంగీ. అతడు మాంత్రికుడని చూడగానే అనిపిస్తుంది.

ఆనందుడు , టోకరుడి భుజంతట్టి, ''నేనీ ఊరు విడిచిపెడుతున్నాను . ఇతడి పేరు సోమన్న. నీవు కొన్ని రోజులు ఇతడి కుటుం

బానికొలవచేయా లి. వారికి ఆకలి బాధ లేకుండా చూసుకో. తర్వాత నీ మంత్ర శక్తితో నేనున్నచోటుకు రా," అన్నాడు.

టోకరుడు గురువుకు నమస్కరించి, సోమన్న వెంట బయలుదేరాడు. వాళ్ళు ఇల్లు చేరేసరికి సెతమ్మ, పిల్లలు సామన్న తినడానికి ఏమైనా తెచ్చాడేమో అని ఆత్రుతగా ఎదురొచ్చారు. టోకరుడు వాళ్ళతో, "మీరంతా కళ్ళు మూసుకుని, ఎవరికేమి తినాలని వున్నదో చెప్పి కళ్ళు తెరవండి," అన్నాడు.

అందరూ కళ్ళు మూసుకున్నారు. సామన్న మిఠాయిలు, బొబ్బట్లు అన్నాడు. అలా ఎవరికి కావలసింది వారు కోరుకుని కళ్ళు తెరిచే సరికి, వంటకాలు వెండిపళ్ళాలలో వడ్డించి వున్నాయి. వాళ్ళు తినడం అవగానే వెండి పళ్ళాలు మాయమైపోయాయి.

అందరూ టోకరుణ్ణి మెచ్చుకున్నారు. టోకరుడు వాళ్ళతో, "నేనిక్కడ పదిరోజులు మాత్రమే ఉంటాను. ఈలోగా మీరు జీవనోపాధికి కొత్త మార్గాలు వెతుక్కోవాలి," అన్నాడు.

ఇది విన్న సామన్నకు బెంగపుట్టింది. అతడు టోకరుడితో, "నాకూ ఇలాంటి మంత్రశక్తులు నేర్పి వెళ్ళు," అన్నాడు.

టోకరుడు నవ్వి, "మనకు బతకడానికి గాలి, తాగడానికి నీరు, తినడానికి ఆహారం కావాలి. వీటన్నింటినీ ప్రకృతి ద్వారా ప్రసాదించిన మహామాంత్రికుడు, దేముడు. మనిషి నేర్చిన మంత్రాల మహిమవల్ల, సుఖసంతోషాలకంటే బాధ, అసంతృప్తే ఎక్కువ. నీమామ నా మాట విని బ్రతుకుతెరువు గురించి ఆలోచించు," అని హితమబోధించాడు.



"మంత్ర శక్తులవల్ల నీకు కలిగిన బాధ, అసంతృప్తి ఏమిటో చెప్పగలవా?" అని అడిగాడు సామన్న చిరాకుపడుతూ.

అందుకు టోకరుడు శాంతంగా, "నా బాధలు ఎవరికీ చెప్పకూడదని గురువాజ్ఞ. నేనిక్కణ్ణించి వెళ్ళేలోగా, ఈ ఊళ్ళో బతుకు తెరువుకు కొత్త మార్గాలు తెలుసుకుని నాకు చెప్పు. నేను నీకు మంత్ర శక్తులు లభించేలా చేస్తాను," అన్నాడు.

ఈ మాటలకు సామన్న సంతోషించాడు కానీ, మంత్రం నేర్వడం అంత సులభంకాదన్న అనుమానం కలిగింది. సామన్న ఇంట్లో అందరికీ మంత్రవిద్య నేర్చుకుంటే బాగుంటుందని వున్నది. కానీ తమలో ఒక్కరికైనా మంత్ర విద్య అబ్బుతుందన్న నమ్మకం వాళ్ళకు కలగలేదు. అందుకని ప్రతిరోజూ తెల్లవారగానే సామన్న, సెతమ్మ ఊరంతా తిరిగి, ఎవరి

అవసిరాలు ఏవి టో తెలు సి కోవాలను కున్నార.

రోజులు గడ స్తిన్నారు . ఒకనాడ సోవన్న, టోకర ణ్ణి, ''వీ గ ర మాఆనంద డ పోట్ట కూటి కోసం యో గినయ్యా నని నాకు చెప్పాడ . మహా మంత్రవేత్తైన నీ వాయనకు శిష్యుడి వెలా అయ్యావు?'' అని అడిగాడు.

''ఆనంద డ వ హాజ్ఞాని. నీ బు ద్ధి విక సించాలని, ఆయన నీకు అలా చెప్పాడు. ఆయన పొట్టకూటి కోసం యోగికావడం నిజంకాదు . వా ంత్రికులకుూష్యచ్ఛార్హత మాడవు . అల్లా ఉద్దీన అద్భుత దీపాన్ని ఆవహించిన భూ తం, పాతాళ భైరవి కథలు వినేమాటామాఆనంద డ జ్ఞాని కాబట్టి నన్ను బానిసి అనకుండా శిష్యు డంటు న్నాడ . ఇదీ వ ంత్రగాడి జీవితం!'' అన్నాడ టోకర డ .

సోమన్న ఈ విషయం భార్యకు చెప్పి, ''టోకర డ వ నన్ను భయ పేట్టాలని చూ స్తి న్నాడని, నా అను వా నం. ఒక వేళ అతడ చెప్పేది నిజమే అయినా,నేను మంత్రవిద్య నేర్చుకుని వి వ్మల్నందర్నీ సి ఖపేడతాన . నేనొక్కణ్ణీ కష్టిపిడితే వా త్రవే ం?'' అన్నాడ .

సీతమ్మ వెంటనే, ''మంత్ర విద్యకు కఠోర సాధన అవసిరం అని తెలు స్తూనే వున్నది. అది వ ధ్యలో ఆకాస్తు ప్రాణ ప్రివూ దం కాబట్టి, ఈ ఆలోచన వూ న కో,'' అన్నది.

చివరకు టోకరుడు వెళ్ళిపోయే రోజు వచ్చింది. అతడు సోమన్నతో, 'నేను వెళ్ళేక మీరెలా జీవిస్తారా అని దిగులు పడుతు న్నాన ,'' అన్నాడ .

అంద కు సోవ న్నా అతడి భార్యా, 'వే వీ వ ధ్య ఊళ్ళో వాళ్ళకు అవసిరవు న వస్తు వుతే వి టో తెలు సి కున్నాం. వాటిని పిట్నం న ంచి తెచ్చి ఇక్కడి వాళ్ళకు అవ్మీ, అలాగే ఇక్కడ తయా రయ్యే వాటిని పిట్నంలో అవ్మీ సి ఖంగా బ్రతకగలం. ఆ వూ య దారి వ ంత్ర విద్యల పిట్ల వూ కు ఆసిక్తి లేద ,'' అన్నార .

ఆ వూ టలు విని టోకర డ చాలా సింతో షించాడ . వారిలో ఆత్మవిశ్వాసిం కలిగి, సి ఖంగా జీవించాలంటే శ్రవి ంచడానికి వి ంచిన వూ ర్గం లేదన్న జ్ఞానోదయ ం కలిగి నందుకు వాళ్ళను మెచ్చుకుని, గురువు ఆనంద ణ్ణి కలు సి కునేంద కు ప్రయా ణ వ యా్యడ .





విష్ణు కథ

అహింసను, శాంతియుత జీవనాన్ని, కులవర్గ రహితమైన సంఘాన్ని ప్రబోధించే బౌద్ధధర్మం మహావృక్షంలాగ సర్వత్రా వ్యాపిస్తున్నది.

జీవకోటిని ఉద్ధరించే కరుణామూర్తిగా వచ్చిన 'తథాగతుడు' అని, 'బోధిసత్వుడు' అని భగవానుడుగా కీర్తింపబడుతున్న బుద్ధుడి ఔన్నత్యం హిమాలయంలాగ పెరిగింది. బుద్ధుడి ఆజన్మవైరి దేవదత్తుడి అసూయా ద్వేషాలు మరింత పెరిగాయి.

బుద్ధుడు వార్ధక్యంలో కూడా దీక్షతో వాడవాడలా తిరుగుతూ సమాజంలో పేదకులాల వాళ్ళను, నిర్భాగ్యులను, అగ్రవర్ణాలవారి చేత అక్రమాలకు, అవమానాలకు గురి అవుతున్న దళితులను తన ప్రబోధంతో సంస్కారవంతులుగా చేస్తూ ప్రియ శిష్యులుగా చేసుకుంటున్నాడు. ఇది కక్ష సాధించడానికి దేవదత్తుడికి మంచి అదనుగా కనిపించింది. బుద్ధుడికి ప్రతికూలంగా ఉన్నవారినందరినీ కూడగట్టుకొని ఎన్నో ప్రతిఘటనలు చేశాడు. తంత్రాలు పన్నాడు.

దేవదత్తుడు బుద్ధుడిని ఎదుర్కొని, "అహింసను బోధించావు బాగానే ఉంది కాని, బౌద్ధ భిక్షువులు మాంసాహారాన్ని ముట్టరాదనీ, బౌద్ధధర్మాన్ని స్వీకరించి నీ శిష్యులైనవారు, ఆహారనియమం పాటించాలనీ ఎందుకు కట్టడి చెయ్యలేదు?" అన్నాడు.

బుద్ధుడు, "నాయనా, దేవదత్తా! బౌద్ధ ధర్మావలంబకులు అహింసను అవలంబించాలని చెప్పనే చెప్పాను. పేదరికం చేత చాలా మంది ఏది దొరికితే అది తిని, మాంసాహారులుగానే ఉండవలసి వస్తున్నది. ధనిక వర్గానికి లభించే మంచి బలకరమైన శాకా



హారాలూ బదప్రజానీకానికి అందుబాటులో ఉండవు కదా? మానవధర్మాన్ని నిర్వర్తించడమే ప్రధానమైన బౌద్ధభిక్షువులు, ప్రాణపోషణకు మాత్రమే ఆహారం తీసుకొనక తప్పదు. వారు తిండి అడుక్కుంటారు. వారికి కబళం వేసేవారు మాంసాహారులు కారాదనీ, శాకాహారులు మాత్రమే అయి ఉండాలనీ శాసించే అధికారం నాకు లేదు. మాంసాహారులనీ, శాకాహారులనీ విడదీసి భిక్షకు వెళ్ళడం కులవర్గాలకు అతీతమైన సర్వసమతను కోరే బౌద్ధ ధర్మానికి విరుద్ధమైనది. బౌద్ధభిక్షువులు వివక్షతకు దారితీయకుండా ఉండాలని కోరుతున్నాను. భిక్షకు వెళ్ళినవాడు ఎవరేది పెట్టినా స్వీకరించక తప్పదు!'' అన్నాడు.

''భిక్షకు వెళ్ళినవాడు ఎవరేది పెడితే అది తినాల్సిందే అంటావా? ఔనా?'' అని నిలదీశాడు దేవదత్తుడు.

బుద్ధుడు చిరునవ్వుతో, ''ఎవరు ఎటువంటి ఆహారంతో జీవనం గడుపుతున్నారో దాన్నే కబళం పెట్టినప్పుడు కులవర్గ భేదాలు లేని భిక్షాన్నాన్ని తినడం భిక్షక ధర్మమే కదా మరి!'' అన్నాడు.

బుద్ధుడి మాటలకు దేవదత్తుడు తల పంకిస్తూ వెళ్ళాడు.

''బుద్ధుడు అంతమొందాలి! లేకుంటే వృద్ధాప్యాన్నీ, ఆరోగ్యాన్నీ లెక్కచేయకుండా ఇంకా ప్రబోధం సాగిస్తూనే ఉంటాడు. హీన జాతుల వారిని సుదర్శ జ్ఞానవంతులుగా చేస్తూ, బౌద్ధులుగా చేర్చుకుంటూనే ఉంటాడు. అణిగిమణిగి ఉండవలసిన దళితులు తెలివి మీరితే, అగ్రవర్ణాలకు వెట్టిగత్తెలుండరు, చాకిరీ చేసేవారుండరు! అంచేత బుద్ధుడు లేకుండా చెయ్యాలి!'' అని అనుకుంటూ దేవదత్తుడు జీవకుడి దగ్గిరికి వెళ్ళాడు.

జీవకుడు హీనకులానికి చెందిన బుద్ధుని శిష్యుడు. బౌద్ధధర్మంపట్ల అమిత విశ్వాసంతో బుద్ధుణ్ణి దేవుడుగా భావిస్తున్నాడు.

దేవదత్తుడు జీవకుణ్ణి ప్రలోభపెట్టి, మాయమాటలతో చేరదీసుకున్నాడు.


''బుద్ధుడు చెప్పేవన్నీ వొట్టికబుర్లు. మీ వర్గాన్ని తన వలలో వేసుకోడానికి అంతా సమానులే అంటున్నాడు గాని, మీలాగే జీవించగలడా? మీరు తింటున్నదే తినగలడా?'' అంటూ జీవకుడి మనసు విరిచి విషబీజాన్ని నాటాడు. బుద్ధుడిని భిక్షకు ఆహ్వానించి ప్రాడమని బాగా నూరిపోశాడు.

జీవకుడు వెళ్ళి బుద్ధుడిని తన ఇంటికి భిక్షకు వచ్చి తన ఆతిథ్యాన్ని స్వీకరించ

వలసిందిగా కోరాడు. బుద్ధుడు జీవకుడి వెంట వెళ్ళాడు. దేవదత్తుడు ప్రచ్ఛన్నంగా కనిపెడుతున్నాడు.

జీవకుడు పిల్చుకొచ్చాడే గాని, తినడానికి వచ్చిన బుద్ధుడికి కబళం పెట్టడానికి తటపటాయిస్తుంటే బుద్ధుడు, "నాయనా, జీవకా, ప్రత్యేకంగా నాకోసం ఏమీ సిద్ధపరిచి ఉంచలేదని సందేహించకు; నువ్వు తినేదే నాకు ఇంత పెట్టు, నీ భిక్ష నమ్ముకుని వచ్చాను!" అన్నాడు.

జీవకుడు బుద్ధుడికి వణుకుతున్న చేతులతో కబళం పెట్టాడు. బుద్ధుడు దాన్ని తృప్తిగా తిన్నాడు.



అప్పటికే బుద్ధుడి ఆరోగ్యం సరిలేదు. వృద్ధాప్యం వల్ల శరీరం జీర్ణశక్తి తగ్గి మన్నది. జీవకుడు పెట్టిన భిక్ష పూ ఒసింతో తయారైనది. అది కూడా అంత మంచిది కాదు.

బుద్ధుడు జీవకుణ్ణి ఆశీర్వదించి వెళ్ళాడు. జీవకుడిలో పాపభీతి మొదలైంది. ముఖం దోషీకివుల్లే మ్లానమై పోతున్నది. చాటుగా కనిపెడుతున్న దేవదత్తుడు, బుద్ధుని నిత్య వర్తనకు విస్తుపోతూనే, తలపెట్టిన ద్రోహానికి నొచ్చుకోవడం మొదలైంది.

సరిపడని ఆహారం విషతుల్యమై బుద్ధుడిని రోగగ్రస్తుణ్ణి చేసింది. రోజు రోజుకూ క్షీణించి పోతున్న బుద్ధుడు అవసాన దశకు వచ్చాడు.

బుద్ధుడు శయనించి ఉన్న వేదిక చుట్టూరా ప్రధానశిష్యులు తలలు వంచి వక్షనంగా విచారంలో మునిగి ఉన్నారు. పరిసరమంతా స్తంభించి నిశ్శబ్దంగా ఉన్నది. అప్పుడు అక్కడికి దోషులుగా తలలు వాల్చుకొని తడబడే నడకతో జీవకుడు, దేవదత్తుడు పశ్చాత్తాపంతో కుమిలిపోతూ వచ్చి బుద్ధుని పాదాల దగ్గిర మోకరిల్లి మన్నించమని వేడుకొంటున్నట్లు వెర్రిచూపులు చూస్తున్నారు.

బుద్ధుడు వారి రాకను గ్రహించి కనులు తెరిచి ప్రేమగా చూసి, ఇద్దర్నీ దగ్గిరికి చేర పిలిచి, "మీరు చింతించవలసిందేమీ లేదు; ఏదో ఒక విధంగా మరణం తప్పిరానిదే కదా! నేను నిర్వాణాన్ని చేరుకోడానికి సాయపడ్డారు. కృతజ్ఞుణ్ణి! నిర్వాణము చర్మచక్షువులకు కనిపించని వెలుగు. జ్యోతి ఆరిపోతున్నప్పుడు వెలుగు ఎక్కడికి వెళుతున్నదో ఆ నిర్వాణపథాన్ని చేరుతున్నాను," అన్నాడు.


దేవదత్తుడిలో గొప్ప పరివర్తన కలిగింది. బుద్ధుని పాదాలు తాకడానికి అనుజ్ఞకోరాడు. బుద్ధుడు అతణ్ణి చేరబిలిచి భుజం మీద చెయ్యి వేసి, "నాయనా, దేవదత్తా! బుద్ధిని

మానవశ్రేయస్సుకు వినియోగించి శ్రమించిన వాడే బుద్ధుడు; ఆ బుద్ధుడికి చావులేదు! మానవజాతి కోసం అవతరించే మహాత్ములందరూ బుద్ధులే! జ్ఞాతివైరంతో వ్యక్తిగతంగా నన్ను ద్వేషించావే గాని ధర్మాన్ని ద్వేషించలేదు. నీ ద్వేషాన్ని నాతోనే నిరిమిచ్చి, నేను వెళ్తున్నాను గనుక నువ్వే నా స్థానంలో ఉన్నావనుకో! మన సోదరులు ఆనందుడు, నందుడు మొదలైన వారంతా రాజభోగాల్ని వదిలి బౌద్ధ భిక్షువులై మానవసేవకు అంకితమయ్యారు. నన్నే అనుసరించి నువ్వు అలాగే బౌద్ధ ధర్మాన్ని అనువర్తించి వ్యాప్తిచెయ్యి. బౌద్ధ సంఘారామాల్ని, బౌద్ధభిక్షువులను తీర్చిదిద్ది సక్రమ మార్గాన నడిపించు! అందుకు నీవు సమర్థుడివి!" అంటూ దేవదత్తుడి తలపై చేతినుంచి, ఆశీర్వదిస్తూ అర్థిస్తున్నట్లుగా చెప్పాడు.

దేవదత్తుడు పులకాంకితుడై మేను మరిచి కన్నులు మూసి, 'బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి,' అని మూడు సార్లు జపించి, "మా బుద్ధభగవానుడా! మానవులే దేవుళ్ళుగా మారే దారి చూపి, వేరే భగవంతుడి గురించిన ఆలోచనకు తావులేని ఉన్నత ధర్మాన్ని బోధించిన నువ్వే భగవానుడివి!" అన్నాడు. చేతులెత్తి మొక్కాడు.

ఆనాడు కూడా వైశాఖ పూర్ణిమ. నిండు చంద్రుడు తూర్పున ప్రకాశిస్తున్నాడు. ప్రపంచపు తూర్పున ఉదయించిన ప్రాగ్జ్యోతిగా కీర్తింపబడిన బుద్ధభగవానుడు నిర్వాణం పొందాడు. పూర్ణచంద్రబింబం మరింత తేజోవంతంగా ఆకాశమధ్యాన ప్రకాశిస్తూ వెన్నెల వెదజల్లుతున్నది.





బుద్ధుని అనంతరం బుద్ధుడు ప్రబోధించిన ధర్మాలు, సూత్రాలు బౌద్ధమతంగా రూపొందినై. బుద్ధుడు దేవుడిగా ఆరాధింపబడ్డాడు. అవతారమూర్తిగా గుర్తించబడ్డాడు.

సూతుడు బుద్ధావతారం ముగించి, దశావతారాల్లో చివరిదైన పదియవ అవతారం కల్క్యవతారం గురించి చెప్పనారంభించాడు:

కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలు నాలుగూ కలిసి ఒక మహాయుగం.

ప్రతి మహాయుగం అంతంలో, కలియుగం చివరిదశలో కలి ప్రభావం తారాస్థాయి నందుకున్నప్పుడు లోకం గొప్ప సంక్షోభంలో పడుతుంది.

'దేవుడనేవాడున్నాడా?' అని ఒకవంక అనిపిస్తూ ఉంటే వేరొకవంక 'మనుషులనేవారున్నారా?' అని అనిపిస్తున్న సమయం అది.

ఏకత్వం నుంచి భిన్నత్వంలో మానవ సంఘం ఛిన్నాభిన్నమై వర్గాలు, వర్గకలహాలు, జాతులు, జాతివైషమ్యాలు, దౌర్జన్యం, దురధికారం, హింస పెచ్చు పెరిగిపోయి మంచివాళ్ళకు నిలువ నీడ లేకుండా పోతుంది.

పాలకులు రాక్షసులెంతో మంచివాళ్ళు అనిపిస్తున్నారు. ఒకరొకరు అన్నివిధాలా దోచుకోవడమే జీవనపరమార్థంగా, మనుషులు క్రూరమృగాలను మించిపోతున్నారు. మత ధురంధరులు పిశాచాలైపోతున్నారు.

మేధావుల మేధస్సు విధ్వంసానికి దోహదం చేస్తున్నది. కోట్లానుకోట్ల జనులు ఒక్కసారిగా నిర్మూలమయ్యే సాధనాలు వచ్చాయి. భూతలం మలమల మాడిపోగల పరిణామాలు వచ్చాయి. అందువల్ల గ్రహాలు వక్రంగా తిరగసాగాయి. ప్రకృతి ధర్మాలన్నీ అస్తవ్యస్తంగా తయారైనాయి. భూమాత విలపిస్తున్నది!

అటువంటి సంకటస్థితిలో దండనీతి తప్ప వేరే మార్గం లేదని విష్ణుమూర్తి దుర్మార్గుల్ని నరికి సన్మార్గులను రక్షణ కల్గించడానికి కల్కిమూర్తిగా అవతరిస్తాడు. అదే కల్క్యవతార అవతరణం.

శివుడు తన అంశతో గొప్ప తెల్లని గుర్రాన్ని కల్పించి కల్కిమూర్తికి ఇస్తాడు. ఆ మహాశ్వం కాలగమనాన్ని మించిన వేగంతో తెల్లని ధూమాన్ని నిశ్వాసంగా విడుస్తూ ధూమకేతువులా ఆకాశగమనం చేయగలుగుతూ గ్రహాంతరాలకు దౌడు తీయగలుగుతుంది.

ఆ గుర్రం మీద కల్కిమూర్తి అధిరోహించి, ఆకాశాన్ని అంటే పెద్ద కత్తిని ధరించి దుష్టశక్తుల్ని హతమార్చడానికి బయలుదేరుతాడు. ప్రళయమేఘాలలోని విద్యుత్తుతో

తయారైన అతని కత్తి మెరుపులాగ నింగి నుండి నేలకు జారుతూ దుష్టఖండనం చేస్తుంది.

కల్క్యవతారమూర్తి యోధునివలె ధగధగలాడే కవచాన్ని ఆపాదమస్తకం ధరించి మంచివాళ్ళకు దివ్యసుందర మూర్తిగానూ, దుర్జనులకు మహాభయంకరమూర్తిగానూ కనిపిస్తాడు.

విష్ణుమూర్తి ఎత్తిన కల్క్యవతారం దేశభేదాల్నిబట్టి అనేక దేశాల్లో అనేక విధాలైన రూపభేదాలతో స్వారిసాగిస్తూ అవతరించిన పనిని నెరవేరుస్తాడు.

కల్కిమూర్తి ధాటికి కలిప్రభావం నలుచుకుపోతూ పారిపోతూంటే, తన దీర్ఘనిశిత కరవాలంతో తరుముతూ లోకంలో దుర్మార్గుల్నీ, పీడక వర్గాలనూ, లోకసంక్షోభకారులైన పాలకులనూ, వర్గాలనూ అంతమొందిస్తూ సజ్జనులకు రక్షణ కల్పిస్తాడు.

కల్కి అవతరణంతో కొత్త మహాయుగానికి నాంది జరుగుతుంది. గ్రహగతులు సక్రమ మార్గాలు పడతాయి.

భూదేవి కల్కి అవతారుడైన విష్ణుదేవుడికి నివాళిపట్టి అనేక విధాలుగా స్తుతి చేస్తూండగా బ్రహ్మాదిదేవతలు, సప్తర్షులు పూలజల్లు కురిపిస్తూ కీర్తిస్తుంటారు. నారదుడు మహతిపై సామగానాన్ని వినిపిస్తుంటాడు.

భూమ్మీద నిరంకుశ రాజ్యపాలనలు, దౌర్జన్యము, అధర్మము నశించి శాంతి నెలకొల్పే కల్కిమూర్తి మానవకోటిని భిన్నత్వం నుంచి ఏకత్వానికి, శాంతియుతమైన సహజీవనానికి మళ్ళిస్తాడు. కృతయుగం మొగ్గతొడిగి మరొక మహాయుగం ప్రారంభమవుతుంది.

కల్కిరూపాన్ని ఉపసంహరించుకొని విష్ణుమూర్తి అంతటా వ్యాపించి విశ్వస్థితికి మూలమై నిలుస్తాడు.

విష్ణుమూర్తి అనగా సర్వత్రా వ్యాపించేవాడు అని నిర్వచనం. సర్వవ్యాపకుడైన విష్ణువు పరిణామ స్వరూపుడు. కాలమే అతని ఉనికి. ఈ మహావిశ్వమే అతని పరిపూర్ణ స్వరూపం —అని చెప్తూ సూతమహర్షి దశావతారాలు ప్రధానంగాగల విష్ణుకథను సమగ్రసంపూర్ణం చేశాడు. –(సమాప్తం)





తెలివి వుండాలి!

నందనపురంలో రత్నాకరుడు పెద్ద వర్తకుడు. అతని ఏకపుత్రుడు అజితసేనుడు. "కాంపుంగల" పట్టణంలో శీలవతి అనేపిల్ల, ధనికుడి కుమార్తె, చక్కనిదనీ, తెలివిగలదనీ, గుణవతి అనీ నలుగురూ చెప్పగా విని, రత్నాకరుడు ఆమెను అజితసేనుడికి పెళ్ళి చేశాడు. ఆమె తెలివితేటలూ, అందమూ చూసి, అజితసేనుడు ఆమెతో అనుకూలంగా కాపురం చేయసాగాడు. రత్నాకరుడు మాత్రం తన కోడలిని కనిపెట్టి ఉన్నాడు.


ఒకనాటి అర్ధరాత్రి వేళ శీలవతి ఒక ఖాళీ కుండను తీసుకుని ఇంటినుంచి బయలుదేరి, చాలాసేపటికి ఆ కుండలేకుండా తిరిగి వచ్చింది. అది మామగారు గమనించి, తన కోడలు సాహసి అనీ, అలాటి మనిషి ఉభయ కుటుంబాలకూ అపకీర్తి తేగలదనీ అనుకుని, మనసులో చాలా బాధపడి, మర్నాడు తన కొడుకుతో, "కొంతకాలం నీ భార్యను పుట్టింట ఉండి రానీ," అన్నాడు.

ఆమె ఇక్కడ సుఖంగానే ఉంటున్నది కదా అని కొడుకు అంటే, "కాదు, ఆమె పుట్టింటికి వెళ్ళితేనే మంచిది," అని తండ్రి పట్టుబట్టాడు.

తన కోడలిని పుట్టింటికి చేర్చే బాధ్యత తానే తీసుకుని రత్నాకరుడు ఆమెను వెంటబెట్టుకుని బయలుదేరాడు. దారిలో ఒక వాగు వచ్చింది. కాలి చెప్పులు తీసి చేత బట్టుకుని నీటిలోకి దిగమని మామగారు కోడలికి చెప్పాడు. కాని ఆమె చెప్పుల కాళ్ళతో వాగు దాటింది. కోడలు తన మాట విననందుకు రత్నాకరుడు బాధపడ్డాడు, కాని పైకి ఏమీ అనలేదు.

కొంతదూరం పోయాక ఒక విరగ పండిన చేను కనిపించింది. "చక్కని పంట! ఖామందు మంచి లాభం పొందుతాడు," అన్నాడు మామగారు.

"తినెయ్యకుండా ఉంటేనూ!" అన్నది కోడలు.



అంత తెలివితక్కువగా మాట్లాడే తన కోడలు కు తెలివిగలదని ఎలా అనిపించిందో రత్నాకరుడికి తెలియలేదు.

తరవాత వాళ్ళు ఒక నగరం గుండా వెళ్ళటం తటస్థించింది.

''ఈ పట్టణం ఎంత బాగున్నది!'' అన్నాడు రత్నాకరుడు.

''శత్రురాజులు దీన్ని ధ్వంసం చెయ్యకుండా ఉంటేను!'' అన్నది శీలవతి.

మరి కొంతసేపటికి తోవలో తగిలిన ఒక మర్రిచెట్టు కింద రత్నాకరుడు విశ్రాంతికి కూర్చున్నాడు. శీలవతి చెట్టుకు దూరంగా వెళ్ళి కూర్చున్నది.

''పెంకిమనిషి! దుర్మార్గురాలు! పెద్ద వాళ్ళంటే లక్ష్యంలేదు. ఈమెను పుట్టింట వదలటం నా కొడుక్కు పెడ విరగడే!'' అనుకున్నాడు రత్నాకరుడు.

తరవాత వాళ్ళు బండిలో కొంత దూరం ప్రయాణించి, ఒక గ్రామంలో ఎరిగినవాళ్ళ ఇంట భోజనంచేసి, బయట విశ్రాంతి తీసుకున్నారు. రత్నాకరుడు తాను వచ్చిన బండిలో పడుకున్నాడు. శీలవతి బండి నీడలో కూర్చున్నది.

అప్పుడు చెట్టుపైన కూర్చున్న కాకి ఒకటి తెగ అరవసాగింది. అది విని శీలవతి, ''ఓసి, కాకీ! ఎందుకలా అరుస్తావు? ఒక పొరపాటు చేసి నేను ఇల్లు వదిలి పెట్టవలసి వచ్చింది. ఇంకో సారి అలాచేస్తే నా భర్త ముఖం కూడా చూడలేనేమో!'' అన్నది.

ఈ మాటలు విని ఆశ్చర్యపడి రత్నాకరుడు చటుక్కున బండి దిగివచ్చి, ''నువ్విప్పుడన్న మాటకు అర్థమేమిటి?'' అని కోడల్ని అడిగాడు.

''సువాసిన ఉన్నందువల్లనే గంధపు చెక్కను అరగదీస్తారు. రంగు ఉండటంవల్లనే జేగురు గడ్డను చితకగొట్టి పొడిచేస్తారు. నా విశేషగుణాలే నాకు శత్రువులైనాయి. నాకు పక్షుల భాష, జంతువుల భాష తెలుసును,'' అన్నది శీలవతి.

ఆమెకు పిచ్చేమో ననుకున్నాడు రత్నాకరుడు. శీలవతి ఇంకా ఇలా చెప్పసాగింది:

''కొన్నాళ్ళక్రితం అర్ధరాత్రివేళ ఆడనక్క కూసింది. నదిలో ఒక స్త్రీ శవం కొట్టుకుపోతున్నదనీ, ఆ శవంపైన ఆభరణాలు నావనీ నక్క అంటున్నది. అది విని నేను ఖాళీకుండ తీసుకుని నదికివెళ్ళి, శవాన్ని నీటినుండి ఒడ్డుకు లాగి, ఆభరణాలు వలిచి

కుండలో వేసి ఆ కుండను గ్ర త్తగా ఒకచోట పాతిపెట్టి, శవాన్ని నక్కకు వదిలి, ఇంటికి తిరిగి వచ్చాను. ఈ చిన్న తప్పు చేసినందు వల్ల నేను ఫ్రీ అన వూ నానికి గ్ర రి అయ్లి ఈ స్థితికి వచ్చాను."

రత్నాకరుడికి ఇదంతా విని ఆశ్చర్యమూ, కోడలిపైన జాలీ కలిగాయి.

శీలవతి ఇంకా ఇలా చెప్పింది:

"అయితే, నా పైన పిశు పి ్యాదు లకు ఎంత అభిమానమో చూడండి. ఆ కాకి ఇంత సేపటినుంచి నాతో చెబుతున్నది, ఆ చెట్టు కింద పెద్ద నిధి ఉన్నదని!"

వెంటనే రత్నాకరుడు ఆ చెట్టుకింద తవ్వాడు. ధనరాశి దొరికింది. అతనికి తన కోడలిమీద అపారమైన విశ్వాసమూ, గౌరవమూ కలిగాయి. ఆయన శీలవతితో, "నేను నిన్ను సిరిగా అర్థంచేసుకోలేక పొయ్యినం దుకు విచారిస్తున్నాను. వునం ఇంటికి తిరిగి పోదాం," అన్నాడు.


తిరుగ్ర ప్రయాణం ఉత్సాహంగా సాగింది. దారిలో తాము మొదట సేదదీరిన మర్రిచెట్టు కనబడగానే మామగారు కోడల్ని, "నువ్వు మర్రిచెట్టు కింద ఎందుకు కూర్చోలేదు?" అని అడిగాడు.

"మర్రిచెట్టు తొర్రలలో పాములుంటాయి. చెట్టుమీద ఉండే పక్షులు రెట్టలు వేస్తాయి," అన్నది కోడలు.

రత్నాకరుడు నవ్వి, "ఔను, నిజమే," అన్నాడు.

తరవాత కొంత దూరం వెళ్ళేసరికి నగరం వచ్చింది.

"ఈ నగరంలో బాటసారుల సౌకర్యం కోసం ఒక్క సత్రమైనాలేదు. ఇది తేలికగా శత్రు రాజుల వశమవుతుంది," అన్నది శీలవతి.



తరవాత కొంతసేపటికి విరగపండిన చేను వచ్చింది. "యజమాని ఈ పంటను అమ్మి, డబ్బును సద్వినియోగం చేస్తేనే నిజంగా లాభం వచ్చినట్టు!" అన్నది శీలవతి.

తరవాత వాగు వచ్చింది.

"వాగులో రాళ్ళుంటాయి, జలజంతువులు ఉంటాయి. నేలమీదలాగా అవి కనిపించవు. అందుచేత నీటిలో నడిచేటప్పుడు విధిగా పాదరక్షలుండాలి," అన్నది.

ఆమె తెలివిని మామగారు ప్రశంసించాడు.

ఇంటికి తిరిగి వచ్చిన భార్యను చూసి అజితుడు చాలా సంతోషించాడు. తన తండ్రి ఆమెకు ఇంటిపెత్తనం ఇవ్వటం చూసి, ఆమె తన తండ్రి విశ్వాసానికి పాత్రురాలయిందని అతను గ్రహించాడు.

ఆ సమయంలో ఆ దేశపురాజు మంత్రిని నియమించే ఉద్దేశంతో అనేక మంది ప్రముఖులను రప్పించి, వారితో గోష్ఠి జరుపుతున్నట్టు జరుపుతూ పరీక్ష చేస్తున్నాడు. దానికి అజితుడు తన భార్యతోసహా వెళ్ళి, రాజుగారి ధర్మశాలలో దిగాడు.

"రాజును కాళ్ళతో తన్నినవారికి ఏమి శిక్షవెయ్యాలి?" అని అకస్మాత్తుగా రాజు ప్రముఖులను అడిగాడు. రాజద్రోహిసేరానికి విధించే శిక్ష విధించాలనీ, కొరత వెయ్యాలనీ, శిరచ్ఛేదం చెయ్యాలనీ, ఒకరిని మించి మరొకరు రాజుగారి మెప్పుకోసం పోటీపడి చెబుతున్నారు.

అజితుడు చప్పున ధర్మశాలకు పరుగెత్తి, శీలవతికి రాజుగారి ప్రశ్న చెప్పాడు.

"రాజును ఎవరు తన్నుతారు? శృంగార చేష్టగా భార్య తన్నాలి. లేదా పిల్లలు తన్నాలి. అందుకు శిక్ష ఏమిటంటే ఏమీ శిక్ష విధించక, మరింత ప్రేమగా చూడటం!" అన్నది శీలవతి.

అజితుడు తిరిగి వచ్చేసరికి సభికులు ఇంకా శిక్షలు చెబుతూనే ఉన్నారు. అందరూ వక్షనంగా ఉన్న క్షణం చూసి అజితుడు, "మహారాజా, రాజును కాళ్ళతో తన్నినవారిని మరింత ప్రేమగా చూసి ఆదరించాలి," అన్నాడు.

అజితుడికి మంత్రి పదవి లభించింది.

అతడు శీలవతితోసహా దివాణంలో కాపురం పెట్టి, శీలవతి సహాయంతో రాజుకు అద్భుతమైన సలహాలిస్తూ, గొప్పమంత్రి అని పేరు తెచ్చుకున్నాడు.



సంగీత నృత్యోత్సవాల కాలం

తమిళనాడులో యేటా మార్గళి నెలారంభం అంటే డిసెంబర్ 15 నుంచి మూడు నెలల పాటు వీనుల విందుగా, కనుల పండువగా సంగీత నృత్యోత్సవాలు జరుగుతాయి. నెల పొడవునా చెన్నయ్ నగరంలో జరిగే మార్గళి విళా సంగీత నృత్యోత్సవంలో 2,000కు పైబడిన సంగీత నృత్య కళాకారులు 20 పైగా వేదికల మీద దాదాపు 300 కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తారు. జనవరి మధ్యలో కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ముఖ్యుడైన త్యాగరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆయన జన్మస్థలం తిరువైయ్యారులో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవంలో వందలాది కర్ణాటక సంగీత కళాకారులు పాల్గొని త్యాగరాజ కీర్తనలను బృందగీతాలుగా ఆలపిస్తారు.



మహాబలిపురంలో జరిగే మామల్లపురం ఉత్సవం ఈ పాటికే ఆరంభమై ఉంటుంది. భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సి, కథక్, కథకళి నాట్య కళాకారులు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహాబలిపురం సముద్ర తీర ఆలయం నేపథ్యంగా ఏర్పాటయ్యే బహిరంగ వేదికపై నాట్య ప్రదర్శనలిస్తారు. ఆ తరవాత సుప్రసిద్ధ నటరాజ దేవాలయం వెలసిన చిదంబరంలో నాట్యాంజలి ఉత్సవం ఆరంభమవుతుంది. ఇక్కడి నాట్యభంగిమలో ఉన్న నటరాజ కాంస్య విగ్రహం ఏడాది పొడవునా వచ్చే భక్తులనూ, దేశవిదేశాల పర్యాటకులనూ విశేషంగా ఆకర్షిస్తోంది. నాట్యాంజలి ప్రదర్శనలు గర్భగుడి సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల వీటిలో పాల్గొనే కళాకారులు నటరాజస్వామి తమను స్వయంగా ఆశీర్వదించిన అనుభూతిని పొందుతారు.

మామల్లపురం, నాట్యాంజలి ఉత్సవాలను తమిళనాడు పర్యాటక శాఖ ఏర్పాటు చేస్తున్నది.



పెన్నా సిమెంట్ వారి


పెన్నా గోల్డ్

Portland Pozzolana Cement

PENNA CEMENT INDUSTRIES LTD.

సుంబా రాజ్య ప్రజలు ప్రతి ఫిబ్రవరి, మార్చ్ నెలలలో పౌర్ణమికి తరవాతి ఏడు, ఎనిమిది రోజులలో సముద్రం నుంచి వచ్చే రంగు రంగుల పురుగులను సేకరించడానికి సముద్ర తీరానికి చేరుకుంటారు. ఎందుకో తెలుసా? ఈ కథ చదవండి:

యువరాణి త్యాగం!



చాలా సంవత్సరాలకు పూర్వం మహాన అనే గొప్పరాజు సుంబారాజ్యాన్ని పాలించేవాడు. ఏళ్ళ తరబడి వర్షాలు లేకపోయాయి. ఎండలు నిప్పులు చెరగసాగాయి. నదీనదాలు ఎండిపోయాయి. పైరు పంటలు లేకపోయాయి. కరువు కాటకాలు ఆ ద్వీపరాజ్యంలో విలయ తాండవం చేయసాగాయి. ఆకలి చావులు, రోగాలు హెచ్చు పెరిగిపోయాయి. రాజు నిలువ ఉన్న ధాన్యాన్ని, పశు మాంసం ప్రజలకు పంచాడు. రాజుగారి ఖజానా ఖాళీ అయ్యింది. అయినా వర్షం వచ్చే సూచనలు కనిపించలేదు.

రాజు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. 'ప్రజల బాధలను చూడలేకున్నాను. ఏమైనా చేసి తీరాలి' అని తీవ్రంగా ఆలోచించసాగాడు. పెద్దలను పిలిచి ప్రజలకు సాయపడడానికి

సలహాలు అడిగాడు. అయినా వాళ్ళు "దేముడు మన మీద ఆగ్రహించాడు. మనమేదో ఘోర అపరాధం చేశావు. ఇప్పుడా పాపఫలితం అనుభవిస్తున్నాము," అని చెప్పిన మాటే మళ్ళీ మళ్ళీ చెప్పసాగారు.

"దేముడు మనల్ని శిక్షించాలనుకున్నప్పుడు దానిని అనుభవించకతప్పదు. మన వినాశమే దేవుడి సంకల్పమైనప్పుడు, దానిని అడ్డుకోవడం మనతరం కాదు," అన్నాడు విజ్ఞుడైన ఒక వృద్ధుడు విచారంగా.

అయితే, రాజు మనస్సు మాత్రం, ఆ మాటను విని ఊరుకోలేక పోయాడు. సమస్యను గురించి రేయింబవళ్ళు తీవ్రంగా ఆలోచించసాగాడు. నిద్రాహారాలు లేకుండా రాజు పడుతూన్న యాతనను చూసి ఆయన ఏకైక కుమార్తె రాతు నైయేల్ భరించలేక పోయింది. ఆమెకు తండ్రే ప్రపంచం. తండ్రికి తన గారాల కూతురంటే ప్రాణం. ఈ సమస్య పరిష్కారానికి తండ్రికి ఎలాగైనా సాయపడాలనుకున్నది. తండ్రితో, "నాన్నా, నా ఆభరణాలూ, దుస్తులూ అన్నీ తీసుకుని, దాని ద్వారా వచ్చే ఆహారాన్ని కొని ప్రజలకు పంచండి," అన్నది.


"వీలు పడదు తల్లీ. నీ ఆభరణాలతో కొనడానికి మన రాజ్యంలో ఆహారం లేదు. ఆహారం కోసం మన దీవిని వదిలివెళ్ళే ఓపిక కూడా మన ప్రజలకు లేదు," అన్నాడు రాజు.

"మరి, దేముణ్ణి ప్రార్థించవచ్చుకదా?" అన్నది నైయేల్.

"మరెందుకోగాని, దేవుడు మనమీద ఆగ్రహం చెందాడు. దేవుడే మనల్ని ఇప్పుడు శిక్షిస్తున్నాడు. అలాంటప్పుడు దేవుణ్ణెలా సాయం అర్థించగలం?" అన్నాడు రాజు.

"దేముడికి క్షమాపణలు చెప్పుకుందాం. చేసిన పాపాలకు ఎలాంటి ప్రాయశ్చిత్తం చేయాలో అడుగుదాం. దేముడు తప్పక క్షమించగలడు," అన్నది నైయేల్.

రాజుకు ఈ సలహా నచ్చింది. వెంటనే ప్రధాన పూజారిని పిలిపించి, "ఏ పాప ఫలితంగా మనం, మన పిల్లలు ఇలాంటి కష్టాలు



అనుభవిస్తున్నామో కనుగొనాలి. దేవుడు మనల్ని క్షమించి మళ్ళీ కరుణ చూపడానికి మనం ఎలాంటి ప్రాయశ్చిత్తం చేయాలో తెలుసుకోవాలి,'' అన్నాడు.


ప్రధాన పూజారి దేవుడి సందేశం పొందడానికి అప్పటికప్పుడే ప్రత్యేక పూజలకు ఏర్పాటు చేశాడు. ఒకనాటి ఉదయం రాజుతో సహా పలువురు ఒక మైదానంలో గుమిగూడి ఉండగా పూజలు ఆరంభమయ్యాయి. కొమ్ములు ఊదారు. తప్పెట్ల మోతలు ఆరంభమయ్యాయి. లయబద్ధంగా వింత శబ్దాలు వినిపించసాగాయి. ప్రధాన పూజారి వాటికి అనుగుణంగా గెంతులు వేస్తూ నాట్యం చేయసాగాడు. సంగీతం, శబ్దం ఎక్కువయ్యేకొద్దీ పూజారి ముందుకూ, వెనక్కూ గెంతుతూ, తుళ్ళుతూ, వంగుతూ గుండ్రంగా తిరుగుతూ నాట్యం చేయసాగాడు. సంగీతం తారాస్థాయికి చేరినప్పుడు పూజారి కూడా అమిత వేగంతో నాట్యం చేస్తూ, స్పృహకోల్పోయినవాడిలా ఊగుతూ కీచుమని దిక్కులు పిక్కటిల్లేలా ఒక కేకపెట్టాడు. ఆ తరవాత ఊగుతూ, ''సింబా ప్రజలారా! మీరు ఘోర పాపం చేశారు. మీ పాప ఫలితం అనుభవించాల్సిందే!'' అన్నాడు పెద్ద గొంతుతో.

ప్రజలు భయంతో, ''దేవుడా, మమ్మల్ని క్షమించు! మా పైకరుణచూపి మమ్మల్ని కాపాడు!'' అంటూ దీనంగా వేడుకోసాగారు.

''మిమ్మల్ని మీరు కాపాడుకోవాలంటే ఒకే ఒక మార్గం ఉన్నది. మీరు నిజంగానే మీ పాపాలకు పశ్చాత్తాపం చెందుతున్నారని రుజువు చేయడానికి, మీ రాజు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన దానిని నాకు సమర్పించాలి!'' అని చెప్పి పూజారి నేలకు ఒరిగిపోయాడు.

ఆ తరవాత అక్కడ చేరిన జనం మౌనంగా అక్కడినుంచి వెళ్ళిపోసాగారు. రాజుకు అత్యంత ప్రీతిపాత్రమైనది ఆయన ఏకైక కుమార్తె అని అందరికీ తెలుసు. ఆమెను దేవుడికి సమర్పించమని చెప్పగలవారెవరు?

రాజు మౌనంగా రాజభవనానికి తిరిగివచ్చాడు. తలొంచుకుని తనకు అత్యంత ప్రీతిపాత్రమైన తన గారాలపట్టి నైమేల్‌ను ఎలా త్యాగం చేస్తాడు? అలా అని ఒక రాజుగా ప్రజల క్షేమాన్ని ఎలా




నిర్లక్ష్యం చేయగలడు? బరువెక్కినహ దయ్యంతో తీవ్రంగా ఆలోచించ సాగాడు.

ఉదయం పై జాకార్యక్రమంలో జరిగిన దానిని, నైయేల్ చెలికత్తెలు ఆమెకు తెలియ జేశారు. తన తండ్రి మనసులో సుళ్ళు తిరుగుతూన్న ఆలోచనలను ఆమె గ్రహించింది. "నా ఒక్క ప్రాణంతో ప్రజలందరినీ కాపాడగలిగినప్పుడు, నేనెందుకు నా ప్రాణం త్యాగం చేయకూడదు?" అని ధైర్యంగా, ఉదాత్తంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది. తండ్రిని సమీపించి, "నాన్నా, నన్ను దేవుడికి సమర్పించు! మన ప్రజల కోసం సంతోషంగా ప్రాణత్యాగం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను," అన్నది నైయేల్ గంభీరంగా.

"తల్లీ! నిన్నెలావదులుకోగలను?" అన్నాడు రాజు వస్తూన్న దుఃఖాన్ని ఆపుకుంటూ.

అయినా నైయేల్ తండ్రికి నచ్చజెప్పి అంగీకరించేలా చేసింది. ఆమెను దేవుడికి సమర్పించడానికి ఒక శుభముహూర్తం నిర్ణయించబడింది. సుంబా ప్రజలు మేళతాళాలతో ఊరేగింపుగా సముద్ర తీరం చేరారు. అక్కడి నుంచే రాకుమారిని లోతైన సముద్ర జలాలలోకి తోయాలి. నైయేల్ మునుపటికన్నా మరింత అందంతో శోభాయమానంగా కనిపించింది. ప్రధాన పూజారి ప్రార్థనలు పూర్తిచేయగానే, రాజు మహాన ఉద్వేగంతో వణుకుతూ, ఉధృతంగా లేస్తూన్న అలల మధ్యకు తన కుమార్తెను తోశాడు. ఆమె సముద్రంలో పడి కనుమరుగ



కాగానే, "మహాసమహారాజా! నువ్వెంతో ఉదాత్త చరితుడివి! నేనెంతగానోసంతసించాను. ఇకపై నీకు అనావృష్టి, కరువుకాటకాలు ఉండవు. త్యాగశీలి, ధీశాలి అయిన నీ కుమార్తె నైయేల్ తన మాతృభూమికి యేటా రెండు సార్లు తిరిగి రాగలదు. మీరామెను గౌరవించాలి!" అన్న గంభీర కంఠస్వరం ఆకాశం నుంచి వినిపించింది!

.... ఆనాటినుంచి యేటా సముద్రం నుంచి వివిధ వర్ణాల పురుగులు గట్టుకు కొట్టుకురాసాగాయి. తమ యువరాణి తమక్షేమాన్ని చూడడానికి రంగురంగుల పురుగుల రూపంలో వస్తుందని అక్కడి ప్రజలు విశ్వసిస్తారు. ఆ పురుగులను సేకరించి, త్యాగమయి యువరాణి రాకునైయేల్ స్మృతిని గౌరవిస్తారు.

ఆర్య

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

30

వీరసింహుడి మరణానంతరం యువరాజు ఆర్య పట్టాభిషేకోత్సవానికి ఏర్పాట్లు ఆరంభమయ్యాయి. జయానందముని ఆదేశానుసారం సామంతరాజు సుఖదేవుడు పరివారంతో శాంతిపురిని చేరుకుని పట్టాభిషేకోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షిస్తూండగా, ఒక సైనికుడు హడావుడిగా అక్కడికి వచ్చాడు.

చిత్రాలు:
గాంధి అయ్యో



సుఖదేవుడు ఆవేశంతో భవనం వెలుపలికి వచ్చాడు.







వీరసింహుడి సైనికులూ, అమరసేనుడూ తాము చాలా అల్ప సంఖ్యాకులమని గ్రహించారు.




మరునాడు ఉదయం, జయానంద ముని ఆశ్రమంలో...

మహాత్మా, నన్ను ఆశీర్వదించండి!


నాయనా, ఆర్యా!


ఈ రోజు నీ జీవితంలో మహత్తరమైనది. ఇన్నాళ్ళు నువ్వెవరివో తెలియకుండా, ఇక్కడ పెరిగి పెద్దవాడివయ్యావు.


అంతా తమదయ మహాత్మా, నేను మీకెంతో ఋణపడి ఉన్నాను.




.... ఆర్యా, నువ్వెక్కడ ఉన్నా, నీకు అవసరమైనప్పుడు నేను నీవెంటే ఉంటాను. నువ్వు ఇప్పుడు మీ తల్లిదండ్రుల సమాధుల వద్దకు వెళ్ళి ప్రార్థించాలి.
చిత్తం, మహాత్మా.


ఆర్య, తల్లిదండ్రుల సమాధుల వద్దకు వెళ్ళాడు.


తన తల్లి సమాధిని చూడగానే, ఆర్య తీవ్రమైన భావోద్వేగానికి లోనయ్యాడు.


మీ బిడ్డను ఆశీర్వదించండి!



అంతలో బాఘా, బాఘీ ఆర్య దగ్గరికి వచ్చాయి.
నేనిప్పుడు రాజధానికి వెళ్ళినా, సమయం ఉన్నప్పుడు తప్పక ఇక్కడికి వస్తాను.



అంతలో సుకన్య అక్కడికి వచ్చి నమస్కరించడంతో ఆర్య అచ్చెరువుతో ఆమెను చూశాడు.
యువరాజా! ఆలయం నుంచి ప్రసాదం తీసుకువచ్చాను.
మంచిది సుకన్యా, మనం ఇప్పుడే శాంతిపురికి బయలుదేరుదాం.


సుకన్య, ఆర్య నుదుట తిలకం దిద్దింది.
ఆ,
ఇక బయలుదేరుదాం.


కనకదుర్గమ్మ ఆశీర్వదించిన ఈ పుష్పహారాన్ని ధరించండి, యువరాజా!
చాలా కృతజ్ఞతలు, సుకన్యా!


సుకన్య తిరిగి వెళ్ళి మేనాలో కూర్చున్నది. ఆర్య వేరొక మేనాలో కూర్చున్నాడు.



ఆర్య కూర్చున్న మేనా ముందు బయలుదేరింది.


ఊరేగింపుగా సాగిన మేనాలు రాజభవనాన్ని సమీపించాయి.
-(వచ్చే సంచికలో ముగింపు)

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

శరీరంలోని అతిపెద్ద అవయవం



మనిషి కాలేయం శరీరంలోని అతిపెద్ద అవయవం. శరీరంలోని రసాయనిక కర్మాగారంగా దీనిని పేర్కొంటారు. ఇది ఉదర కుహరంలో కుడివైపున డయాఫ్రమ్ (వపి) అనే పొరకు దిగువభాగంలో ఉంటుంది. కిందివైపు పక్క ఎముకలు దీనికి రక్షణ కల్పిస్తాయి.

బయటి నుంచి తాకి చూస్తే కాలేయం తెలియదు. అయితే, ఏదైనా రుగ్మత కారణంగా అది వ్యాకోచించినప్పుడు ఉదరకుహరాన్ని కాస్త లోపలికి లాక్కున్నట్లయితే పక్క ఎముకల దాపున దీనిని తాకి చూడడానికి వీలవుతుంది.

కాలేయం ప్రధానంగా నూతన రసాయనాల సంశ్లేషణ, విషపదార్థాల తటస్థీకరణ అనే రెండు పనులు చేస్తుంది. ఇది దాదాపు 500 పనులు చేస్తుందని విజ్ఞానవేత్తలు కనుగొన్నారు. కొవ్వుపదార్థాలను విడగొట్టడం, గ్లూకోజ్‌ను గ్లైకోజెన్‌గా మార్చడం, కొలెస్ట్రాల్ తయారు చేయడం మొదలైన పనులను కాలేయమే చేస్తుంది.

మన పరిసరాలు

విత్తనాల పూసలు

అతి ప్రాచీనకాలం నుంచే, పూసలు మనిషిని ఆకర్షిస్తున్నాయి. నగల తయారీలో, అందమైన అలంకార వస్తువులు, బట్టలు తయారు చేయడానికీ వీటిని ఉపయోగిస్తారు. మామూలుగా పూసలను రాళ్ళ నుంచి, గాజు నుంచి, లేదా ప్లాస్టిక్ నుంచి తయారుచేస్తారు. ఒక మొక్క విత్తనాల నుంచి కూడా పూసలు తయారు చేస్తారన్న సంగతి మీకు తెలుసా? ఆ మొక్క పేరు 'జాబ్స టియర్స్'. బైబిల కథలలో విపరీతంగా కన్నీళ్ళు కార్చిన 'జాబ్' పాత్ర పేరుగా ఆ పేరు వచ్చింది. అయితే జపమాలలు తయారుచేసే కేథలిక్కులు దీనిని 'మేరీస టియర్స్' అంటారు.

ఈ మొక్క విత్తనాలు నున్నగా రెండు చివరలా బెజ్జాలు కలిగి చూడడానికి బాష్ప బిందువుల్లాగే ఉంటాయి. అంటే, పూసలకు ఉండే లక్షణాలన్నీ వీటికి సహజంగా ఉన్నాయన్నమాట.

బాటలకు ఇరువైపులా పెరిగే ఈ మొక్కలు, కలుపు మొక్కల్లా ఉంటాయి. వీటి విత్తనాలు ముత్యాల్లా చాలా తెల్లగా ఉంటాయి.



విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

విలక్షణ పరిష్కారం



వర్షాకాలం వచ్చిందంటే చాలు, దోమల బెడద ఎక్కువవుతుంది. చుట్టు పక్కల మురికి నీళ్ళు నిలవడమే దీనికి ముఖ్యమైన కారణం. దోమలు నిద్రాభంగం కలిగించడంతో పాటు మన రక్తాన్ని పీల్చుకుని మనలను ప్రమాదకరమైన వ్యాధులకు గురిచేస్తాయి. వర్షాకాలంలో రకరకాల జ్వరాలు ప్రబలడానికి దోమలే ప్రధాన కారణం. దోమలను నివారించడానికి మన ప్రభుత్వం రకరకాలుగా ప్రయత్నిస్తోంది. దోమలను తరిమి కొట్టే రకరకాల వస్తువులు, మందులు మార్కెట్లో లభ్యమవుతున్నాయి.

ఢిల్లీ ఐఐటిలోని పరిశోధకులు దోమల నివారణకు విలక్షణమైన పరిష్కారాన్ని కనుగొన్నారు. దోమలను తరమడానికి 'పెప్పర్‌మింట్' (పోదీనా) మొక్కనుంచి తీసిన రసం, నూనె బాగా పనిచేస్తాయని కనుగొన్నారు. మలేరియా రోగకారకాలున్న 'అనోఫిలిస్' దోమల మీద కూడా ఇది శక్తివంతంగా పని చేస్తుందని చెబుతున్నారు. అంటే, దీని ద్వారా మలేరియాను కూడా నివారించవచ్చన్న మాట!

మన దేశం గురించి తెలుసుకుందాం-క్విజ్

ఈ నెలలో సంగీతం గురించి తెలుసుకుందాం



1. దక్షిణ భారత శాస్త్రీయ సంగీతానికి కర్ణాటక సంగీతం అని నామకరణం చేసినవారెవరు? ఎప్పుడు?

2. అక్బర్ చక్రవర్తి ఆస్థాన సంగీత విద్వాంసుడు ఎవరు? ఆయన ప్రాచుర్యం కలిగించిన సంగీతశైలి ఏది?



3. కర్ణాటక సంగీతంలో త్రిమూర్తులుగా పేరుగాంచిన వారెవరు?



4. మన దేశాన్ని పాలించిన ముస్లీం పాలకులు 'గజల్'కు ప్రాచుర్యం కలిగించారు. దాని జన్మస్థానం ఏది? సుప్రసిద్ధమైన గజల్ గాయని ఎవరు?

5. తమిళంలో పరమ శివుణ్ణి కీర్తిస్తూ పాడే భక్తిగీతాలను ఏమంటారు?



(సమాధానాలు 66వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.


NARAYANAMURTHY TATA


NARAYANAMURTHY TATA

వ్యాఖ్యలను కాంపిటీషన పోస్టుకార్డుపైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు జనవరి 2006 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్సఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600097.

అభినందనలు

అక్టోబర్ నెల పోటీ ఫలితాలు





సీ. నాగప్రణీత
డాటరాఫ సీ. శ్రీనివాస
III క్రాస రోడ్
రాంజీ నగర్,
నెల్లూరు - 524 002 (ఆం. ప్ర.)

మొదటి ఫోటో : భయం లేదు బొమ్మగా!
రెండవ ఫోటో : బెదిరిపోను అమ్మగా!!

సమాధానాలు :

1. 15వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యంలో ప్రధానమంత్రిగా ఉన్న విద్యారణ్యస్వామి.
2. తానసేన, ధ్రుపద.
3. త్యాగరాజు, శ్యామ శాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు.
4. పర్షియా (ఇప్పటి ఇరాన); బేగం అఖ్తర్
5. తేవారం.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

అద్భుతమైన భారతదేశం!



ఆనందోత్సాహ సమయం.
మీరు నూతన ఉత్సాహ ఉత్తేజాలను పొందడం ఒరిస్సాకు విచ్చేయడం.

మీకు మీరు స్వయంగా అనుభవిస్తే తప్ప అదేమిటో మీకు తెలిసిరాని అపూర్వ అనుభవం... ఒరిస్సా జీవోత్సవం... జీవకళ తొణికిసలాడే సుసంపన్న మహోత్సవం... దివ్య సంగీత, నృత్య కళారూపాల సమ్మేళన సంరంభం. హస్తకళల అందాలు, సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తే ప్రదర్శనలు, సంగీత విభావరులు... ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుని అలరించే ఏదో ఒక ప్రత్యేక అంశం. జీవితంలో మరపురాని ఆనందానుభవం, అంతంకాని ఉత్సవ సంరంభం.

ORISSA

ప్రకృతి సౌందర్యం • పురాతనం • మహోన్నతం!

mudra otdc 1707

బీచ్ ఫెస్టివల్, పూరి 23-27 నవంబర్ 2005 • కోణార్క్ ఫెస్టివల్ 1-5 డిసెంబర్, 2005: ఒడిస్సీ సెలిబ్రేషన్
• శ్రీక్షేత్ర ఉత్సవ్ పూరి 14-25 డిసెంబర్, 2005: జగన్నాథ స్వామి కళారాధన
• ఏకామ్ర ఫెస్టివల్ 6-15 జనవరి, 2006, కలింగ మహోత్సవ్, ధౌళి : 4-5 ఫిబ్రవరి 2006 • రాజారాణీ మ్యూజిక్ ఫెస్టివల్, భువనేశ్వర్ 26-28, ఫిబ్రవరి 2006
• పరబ్ (ట్రైబల్ ఫెస్టివల్) కొరాపుట్ 16-18 నవంబర్ 2005

Contact: (0674) 2432177, e-mail: ortour@orissatourism.gov.in, website:www.orissatourism.gov.in

CHANDAMAMA (TELUGU) DECEMBER 2005
REGD NO. TN/PMG(CCR)-599/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO. 1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO.373/03-05 FOREIGH - WPP NO.374/03-05



మహా సమృద్ధికరం
మహా ఆనందం
మహా వినోదం



మహా లాక్టోలో సమృద్ధికరంగా పాలు, మాల్ట్, నెయ్యి... వున్నాయి, అయినా 50 పై.
అపడానికి ఈ కారణం చాలు. ఇక మీరెప్పుడు ఒకటి తీసుకుంటున్నారు ?

Rediffusion-DY&R/NCL/Chen/40024 Tel